ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

Regd. H. 309

ఉచితం *

Largest Circulated Telugu Daily Published From The Capital

# ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

శుభవార్త
చెమట పండించే రైతులకు అధిక దిగుబడినిచ్చే
సునంద పవరు స్ప్రేయర్లు
రెడీస్టాకునుండి లభించును.
వివరములకు:
మోడరన్ మార్కెటింగ్
ఎంటర్ ప్రైజెస్
5-8-512/51 లిబర్టీషాపింగ్ సెంటర్
చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్-500001
(R-6459)

బెంగాల్ బ్యాంప్స్
జి.వి. పరశురామ్ & కం.
హైదరాబాద్. A.P.

సంపుటి : 14 సంచిక 81 * సికిందరాబాద్ 26—12—1973 బుధవారం * 4 పేజీలు : 14 పైసలు

# కృష్ణా నదీజలాలలో 800 టి.ఎమ్.సి. మేర మన రాష్ట్ర వాటాగా నిర్ణయం

## మన రాష్ట్రానికి 565 టి.ఎమ్.సి., కర్ణాటకకు 695 టి.ఎమ్.సి. మేర లభించేస్తూ ట్రిబ్యునల్ అవార్డు

లక్నో, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

కృష్ణా నదీజలాలలో మహారాష్ట్రకు 565 టి. ఎం. సి., కర్ణాటక రాష్ట్రానికి 695 టి ఎం సి., ఆంధ్రప్రదేశ్‌కు 800 టి. ఎం. సి. గరిష్ఠ వాటాలుగా కేటాయిస్తూ కృష్ణాజలాల ట్రిబ్యునల్ నిర్ణయం ప్రకటించింది.

ట్రిబ్యునల్ తీర్పునకు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు కట్టుబడి ఉండాలి. కృష్ణా జలాలను మూడు రాష్ట్రాల మధ్య పంపిణీకి ప్రస్తుతం నిర్ణయించిన కోటాలను 2000 సంవత్సరం మే 31వ తేదీ తర్వాత ఎప్పుడైనా పునః పరిశీలించవచ్చునని ట్రిబ్యునల్ సూచించింది.

కృష్ణానదిలో విజయవాడ వద్దకు నీటి పరిమాణంలో 75 శాతం 2,060 టి.ఎం.సి అని నిస్సందేహంగా నిర్ధారించినప్పుడు, ఆ పరిమాణాన్ని మూడు రాష్ట్రాలమధ్య పంపిణీ చేయడమైనదని ట్రిబ్యునల్ పేర్కొంది.

ట్రిబ్యునల్ నివేదికను కేంద్రప్రభుత్వగెజిట్ విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె.సి. పంత్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడి చేశారు.

1968-69 సంవత్సరం తర్వాత నిర్మించిన భారీ ప్రాజెక్టులవల్ల లభించే అదనపు నీటిని రాష్ట్రాలు వినియోగించుకోవచ్చునని ట్రిబ్యునల్ అనుమతించింది.

మహారాష్ట్ర, తుంగభద్ర, వేదవతి ఉపనదుల లోయలలోను, కీమానది జలాలను, కాగ్నానది పరీవాహకప్రాంతంలోను నీటిని రాష్ట్రాలు వినియోగించుకోవడంపై ట్రిబ్యునల్ కొన్ని ఆంక్షలు విధించింది.

మహారాష్ట్రకు నిర్ణయించిన కోటాలో కృష్ణానది లోయనుండి, కోయ్నా హైదరాబాద్ ప్రాజెక్టుకు 67 హెయింట్ 5 టి. ఎం. సి. కన్న ఎక్కువ నీటిని మళ్ళించరాదని ఆదేశించింది. ప్రస్తుత వినియోగాన్ని 97 టి ఎం.సి.కి తగ్గించడానికి ట్రిబ్యునల్ ఒక కార్యక్రమాన్ని సూచించింది.

టాటా హైదరాబాద్ ప్రాజెక్టు కృష్ణా నదీ లోయనుండి విదర్భకి 64 హెయింట్ 5 టి.ఎం.సి.కన్న ఎక్కువ నీటిని మళ్ళించరాదనికూడా ట్రిబ్యునల్ ఆదేశించింది.

ప్రతి సంవత్సరం కృష్ణాజలాల వినియోగం, నీటి తీరువా నీరు అవిరిగా మారినందువల్ల ఏర్పడిన నష్టం గురించి మూడు రాష్ట్రాలు ఖచ్చితమైన లెక్కలను వివరంగా తయారుచేసి, సంగమ నివేదికలను తప్పిన రెండు రాష్ట్రాలకు పంపుతుండాలని ట్రిబ్యునల్ ఆదేశించింది.

ట్రిబ్యునల్ అధ్యయనం 2000 సంవత్సరం మే నెల 31వ తేదీ తర్వాత ఏప్పుడైనా పునఃపరిశీలించవచ్చు. అయితే ప్రస్తుతపు పంపిణీ ఆధారంగా రాష్ట్రాలు చేపట్టిన కార్యక్రమాలకు నిలుపుదల వరకు అంతరాయం కలుగని రీతిలో పునః పరిశీలన లేదా సవరణ జరుగాలని ట్రిబ్యునల్ సూచించినది.

పునః పరిశీలన కోసం ఏర్పాటయ్యే

(మిగతా 2వ పేజీలో)

## రాష్ట్రానికి నిర్ణయించిన కోటాపట్ల అసంతృప్తి

గుంటూరు:— కృష్ణా నదీజలాలలో ఆంధ్రప్రదేశ్ వాటాగా 800 టి.ఎం.సి.ని నిర్ణయిస్తూ ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డు రాష్ట్ర అవసరాలకు సరిపోదని ఆంధ్ర ప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సంయుక్త అధ్యక్షుడు శ్రీ డి. బాపయ్య నేడు ఒక ప్రకటనలో చెప్పారు.

1961 సంవత్సరంలో రాష్ట్ర అవసరాలను 1248 టి.ఎం.సి గా గుర్తించారని రాష్ట్రం మరల అమేరకుడుగాలని ఆయన చెప్పారు.

బొంబాయి, కృష్ణాజలాల ట్రిబ్యునల్ అవార్డుపై మహారాష్ట్ర ప్రభుత్వ వ్యాఖ్యానం మీదనే లభించలేదు. ఉప ముఖ్యమంత్రుల సమావేశంలో ఈ విషయం పరిశీలనకు రాగలదని భావిస్తున్నారు.

## కిసింజర్, వాల్డ్‌హేమల హత్యకు అరబ్ గెరిల్లాల కుట్ర

### "న్యూయార్క్ పోస్ట్" పత్రిక కథనం

న్యూయార్క్, డిసెంబర్ 25 (రాయిటర్) "న్యూయార్క్ పోస్ట్" పత్రిక ప్రకటించింది.

అమెరికా విదేశాంగమంత్రి డా క్టర్ కిసింజర్‌ను, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ కర్ట్ వాల్డ్‌హేమ్‌ను హత్యచేయడం ద్వారా జనీవా మహాసభ చర్చలను ఆపరోధం కల్పించడానికి పాలస్తీనా గెరిల్లాలు పథకాలు రచించారు. జనీవాకు బయలుదేరినట్లు అమెరికా పోలీసులకు అధికారి కర్నల్ హెచ్.వి. ట్రింబుల్‌కు గుర్తుతెలియని వ్యక్తుల ద్వారా సమాచారం అందినట్లు "న్యూయార్క్ పోస్టు" పత్రిక ప్రకటించింది.

ఈ గెరిల్లాలవద్ద బజూకాలు, చేతిబాంబులు, మందుపాతరలు కలవని తెలియగా అధ్యక్షుడు కర్నల్ ముహమ్మర్ గద్దాఫీ ఆర్థిక సహాయంతో వారు జెనీవాకు వస్తున్నారని ఈ పత్రిక ప్రకటించింది.

ఈ సమాచారం అందగానే స్విట్జర్లాండులోని అమెరికన్ సెక్యూరిటీ ఏజెంట్లను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు కూడా ఈ పత్రిక ప్రకటించింది.

## చమురు ఉత్పత్తి హెచ్చింపునకు అరబ్ రాజధానుల నిర్ణయం

కువైట్, డిసెంబర్ 25 (రాయిటర్)

చమురు ఉత్పత్తిని వచ్చేనెల పదిశాతం మేర మళ్ళీ పెంచాలని చమురు ఉత్పత్తి చేసే అరబ్ రాజ్యాలు నిర్ణయించాయి.

ఐదుశాతం మేర ఉత్పత్తి తగ్గించాలనే లోగడి నిర్ణయాన్ని మార్చుకొని అరబ్ దేశాలు కొత్తగా పై నిర్ణయం గైకొన్నాయి.

తొమ్మిది అరబ్‌దేశాల చమురు వ్యవహారాలశాఖల మంత్రుల మధ్య మొత్తం తొమ్మిది గంటలపాటు చర్చలు జరిగిన అనంతరం ఆనిర్ణయం గైకొన్నట్టు సౌదీ అరేబియామంత్రి షేక్ అహ్మద్ జకీయామాని ప్రకటించారు.

అయితే, అమెరికాకు చమురుసరఫరాపై విధించిన ఆంక్షలను పునరాలోచన తొలగించడంలేదని అయన చెప్పారు. ఆంక్షలు రికా బలాలు జపాన్‌లో చమురు కొనుగోలు తొలగించవలసినంతగా అమెరికా ధోరణి మారలేదని ఆయన అన్నారు.

ఇజ్రాయిల్ అనుకూల వైఖరి తీసుకున్నందున అమెరికా పాలెస్టీనీయులకు చమురు సరఫరాను పూర్తిగా నిలిపి వేయాలని అరబ్ రాజ్యాలు లోగడ నిర్ణయించాయి.

సరఫరాపై ఆంక్షలతోపాటు ఉత్పత్తిని కూడా తగ్గించడంవల్ల పశ్చిమ యూరప్, జపాన్‌లలో పలు పారిశ్రామిక దేశాలకు చమురు సరఫరా తగ్గిపోయింది. ఆ కమిత పాంతాలనుండి ఇజ్రాయిల్ వైదొలగాలనే అరబ్ రాజ్యాల అభ్యర్థనను బలపరిచేలా చమురు వినియోగ దేశాలపై ఒత్తిడి తీసుకురావడానికి అరబ్ రాజ్యాలు అభ్యర్థులు గైకొన్నాయి.

### జపాన్ ప్రకటన

టోక్యో: వచ్చేనెల మధ్యనుండి అమెరికాకు చమురు సరఫరాపై విధించిన ఆంక్షలను పునరాలోచన తొలగించి అమెరికా బలాలు జపాన్‌లో చమురు కొనుగోలు ఆపివేయాలని విదేశాంగమంత్రి ఒహిరా ప్రకటించారు.

చమురు కొరత తీవ్రత దృష్ట్యా తన బలాలకోసం కొనుగోలుచేసే చమురును అమెరికా తగ్గించుకోవాలని జపాన్ ప్రభు

(మిగతా 2వ పేజీలో)

## ముఖ్యమంత్రి నేడు ఢిల్లీ పయనం

హైదరాబాద్, డిసెంబర్ 25

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు లేపు ఇక్కడినుండి విమానంలో ఢిల్లీ బయలుదేరి వెడతారు. ఈ నెల 28వన ఆయన రాష్ట్రానికి తిరిగి వస్తారు.

## సామాన్య ప్రజలకు తోడ్పడే సాధనాలుగా బ్యాంకుల నిర్వహణ

### ఆంధ్రాబ్యాంకు స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి గిరి ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

బ్యాంకింగ్ పరిశ్రమ నేడు పరివర్తన దశలో ఉన్నదని, ఇంతవరకు సమాజంలోని కొన్ని తరగతులకు మాత్రమే ఉపయోగపడుతున్న ఈ పరిశ్రమ జనసామాన్యానికి ఉపయోగపడేదిగా రూపొందాలని రాష్ట్రపతి వి.వి. గిరి ఇక్కడ నేడు అభిప్రాయపడినారు.

ఆంధ్రబ్యాంక్ స్వర్ణోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి వి.వి. గిరి బహుత్తరంగంలోని బ్యాంకులు సాధారణ ప్రజలకు తోడ్పడే విధానాలను అనుసరిస్తున్నాయనీ వీనికార్యకలాపాలు మొత్తం బ్యాంకింగ్ పరిశ్రమపై మంచి ప్రభావాన్ని కలిగిస్తున్నాయని ఈ పరిశ్రమలోనున్న ప్రతిఒక్కరు ప్రజలకు సేవచేయడం తమ కర్తవ్యంగా ఇప్పటి నుంచి గ్రహించి ఉండాలని తాము భావిస్తున్నామని పేర్కొన్నారు.

బ్యాంకింగ్ కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయడం వస్తూ వ్యాకమనీ, లీడ్‌బ్యాంక్ స్కీముగా ఈ సంవత్సరం రాష్ట్రపతి పథకాలు పేర్కొనారు. ఈ పథకాన్ని అనుసరించి సమీపంలోని పత్ర జిల్లాను ఒకొక్క బ్యాంకుకు పరిత్యజిస్తారు. ఆ జిల్లాలో ఆ బ్యాంకు తన కార్యకలాపాలను విస్తరించి సమగ్ర ఆర్థిక అభివృద్ధికి తోడ్పడవలసి ఉంటుంది. ప్రభుత్వ రంగంలోని బ్యాంకులకి ప్రధానంగా ఈ పథకాన్ని అన్వయింప చేస్తున్నారు. రెండు ప్రయోగాలు బ్యాంకులకు కూడా ఈదార్థత అప్పగించారని అది బ్యాంకులలో ఆందోళన కలిగించిందని రాష్ట్రపతి సూచించారు.

కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా గడచిన ఐదు సంవత్సరాలలో బ్యాంకింగ్ పరిశ్రమ తీవ్రమైన మార్పులకు లోనయినదని బ్యాంకు కార్యకలాపాలు కేవలం ఆర్థిక వ్యవహారాలకే పరిమితం పరిమితమై లేదని అంగీకరించి ప్రధానసామాజిక అవసరాలనిరాష్ట్రపతి అన్నారు. పెరుగుతూ ఉన్నట్టుగా డబ్బును సేకరించి ఎక్కువ లాభాలు ఆర్జించడమే బ్యాంకు లక్ష్యం కారాదని అవి సమాజాభివృద్ధికి తోడ్పడాలని, ప్రజలలో పొదుపు అలవాటును పెంపొందించాలని సమాజానికి అధికంగా ఉపయోగపడే ఉత్పత్తి పథకాలకు నిధులను సమకూర్చాలని రాష్ట్రపతి తెలిపారు.

సమాజోపయుక్తమైన కార్యకలాపాలను చేపట్టే వారికి పరిశ్రమలను నిర్వహించుకొనే వారికి బ్యాంకులు మీద నిచ్చలేలసలహాదారు పాత్ర తోడ్పడవలసిన అవసరం కలదని రాష్ట్రపతి అన్నారు. దేశవ్యాప్తంగా వ్యవసాయం ఆధార పరిశ్రమలు నిర్వహించడానికి బ్యాంకింగ్ వ్యవస్థ తోడ్పడాలనీ, లఘుపరిశ్రమలకు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వా

(మిగతా 2వ పేజీలో)

## ఎయిర్‌లైన్స్ మేనేజ్‌మెంట్ ప్రకటనపై విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

ఇండియన్ ఎయిర్‌లైన్స్ సిబ్బందిలో అత్యధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహించే ఎయిర్‌లైన్స్ ఎంప్లాయీస్ యూనియన్ ఎయిర్ కాస్ట్ ఇండస్ట్రీ అసోసియేషన్‌తో రాజీ కుదిరే అవకాశం లేదని పత్రికాముఖం ద్వారా ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ మేనేజ్‌మెంటువారు చర్చలకు ఆహ్వానం కలిగి రీలలో బాధాకరమైన్ని కలుషితంచేస్తున్నారని ఎంప్లాయీస్‌యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎన్. రాయ్‌చౌధరి అన్నారు.

నిన్నటి సమావేశంలో చర్చలు తిరిగి కొనసాగుతాయని చెప్పి తరువాత రాజీ కుదిరే సూచనలు లేవని మేనేజ్‌మెంటు ప్రకటించడం దోషభూయిష్టమైనదని ఆయన అన్నారు.

## రాపసమైత్రతా పరిరక్షణద్వారా వెర్నాటు ధోరణుల నిరోధం

### పార్లమెంటు సభ్యుడు శంకరగిరి ప్రశంస

హైదరాబాద్, డిసెంబర్ 25

దేశం చెక్కు రాష్ట్రాలుగా విభాగింపబడకుండా ఆంధ్ర ప్రదేశ్ నివారించి తన పతిష్ఠను ఇనుమడింపచేసుకున్నదని పార్లమెంటు సభ్యులు వి. శంకరగిరి నేడు పేర్కొన్నారు.

ఎడెన్ గార్డెన్‌లో జరిగిన లయన్సుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శంకరగిరి ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల ప్రజలు వెర్నాటు ధోరణిని వదలివేయడాన్ని ప్రశంసించారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర రాష్ట్రీయ మంత్రి ఎల్. లక్ష్మణదాసు అటు ఆంధ్ర ప్రదేశ్‌లోని ప్రాంతాలు పరస్పరం కలిసి రూపొందించడంలో శ్రీ శంకరగిరి నిర్వహించిన పాత్రను ప్రశంసించారు.

తొలుత శంకరగిరికి అనరరీ ఫ్లైట్ క్లాస్ మేజిస్ట్రేట్ల సంఘం కార్యదర్శి ఎం. ఎ. నాయుడు స్వాగతం చెప్పారు.

## రాష్ట్ర అభివృద్ధి సాధనకు సత్వర పారిశ్రామికీకరణయే సరియైన మార్గం

### ముఖ్యమంత్రి వెంగళరావు ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

రాష్ట్రాభివృద్ధికి సత్వర పారిశ్రామికీకరణయే సరియైన మార్గమనీ పారిశ్రామికీకరణ తనం నుండి ఏమిటి, సాధించడానికి ఇదే సరియైన మార్గమని ముఖ్యమంత్రి జి. వెంగళరావు నేడు అన్నారు.

విద్యావంతులైన యువకులు చాలమంది నేడు నిరుద్యోగులుగా ఉన్నారని ఇది ఆందోళనకరమైన సమస్య అని వారికి ఉద్యోగావకాశాలు కల్పించి వారు నిరాశా నిస్పృహలకు గురికాకుండా చూడడానికి అవసరమనీ ప్రభుత్వోద్యోగాలు ఎప్పుడూ లేవు కాబట్టి పరిశ్రమలను పెంచడం తప్పనిసరి అని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు అన్నారు.

అధ్యక్షోపన్యాసం జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

పరిపాలనా యంత్రాంగంలోని లోపాలనీ తిని, అందరూ తమ తమ్ని నిర్మూలించాలన్న తన దృఢ నిశ్చయాన్ని శ్రీ వెంగళరావు నేడు పునరుద్ఘాటించారు.

ముఖ్యమంత్రియైన తాను తన మంత్రివర్గంలోని మంత్రులు ఈ అవినీతికి ఎట్టి ఆస్కారం ఇవ్వడంలేదని అన్నారు. ఈ సంగతి ఎవరికి తెలియదు. ఈ విషయం గురించి ఎవరికి ఏ ఫిర్యాదులు అందినా వాటిని నిర్మూలించగలమని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎబోటి ఈ సన్మానసభకు అధ్యక్షత వహించారు.

## త్వరలో రాష్ట్రపతి పాలన

### ఆంధ్రప్రదేశ్ ఎమర్జెన్సీ ఎత్తివేత

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ ఎమర్జెన్సీ ఎత్తివేయడం, రాష్ట్రపతి పాలన విధించడం త్వరలో జరుగుతాయని ఢిల్లీ వర్గాలు పేర్కొన్నాయి.

ఆంధ్రప్రదేశ్ ఎమర్జెన్సీ ఎత్తివేయడం, రాష్ట్రపతి పాలన విధించడం త్వరలో జరుగుతాయని ఢిల్లీ వర్గాలు పేర్కొన్నాయి.

## అచిరకాలంలో ప్రజాస్వామ్య సోషలిజం స్థాపన

### డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ ఆశాభావం

భోపాల్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

దేశంలో త్వరగా ప్రజాస్వామ్య సోషలిజం వస్తుందనీ, ఆర్థిక అసమానతలు తొలగిపోతాయని కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాళ్‌శర్మ ఆశాభావం వ్యక్తం చేశారు.

తన పుట్టిన రోజు సందర్భాన జరిగిన సన్మానానికి సమాధానమిస్తూ డాక్టర్ శర్మ పై విధంగా అన్నారు.

సోషలిజం దిశగా యువకులు మహోద్యమం సాగించి పనిచేయవలసిందేనని ఎక్కడా విరమించడానికి వీలు లేదని ఆయన అన్నారు.

భోపాల్ జిల్లాకాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన సన్మానం జరిగింది.

దారిద్ర్య నిర్మూలన అనే కాంగ్రెస్ లక్ష్యాన్ని సాధించడానికి అనుకూలమైన వాతావరణాన్ని కాంగ్రెస్ కార్యకర్తలు సృష్టించాలని కార్యకర్తలు గడ్డకట్టి పస్తేనే ఇది సాధ్యమని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ప్రకటించిన సన్మాన పత్రికను డాక్టర్ శర్మకు అధ్యక్షుడు శ్రీ బహాన్ జహూరిస్తూ పార్టీ అధ్యక్షుడు శ్రీ శర్మకు జరిగిన సన్మానాన్ని పార్టీ కార్యకర్తలకు జరిగిన సన్మానంగా భావించవలసి వుంటుందని అన్నారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషీ, పంజాబ్ ముఖ్యమంత్రి గ్యానీజైల్ సింగ్‌కూడా ప్రసంగించారు.

## ఇంటిలో పొగవల్ల ఇద్దరి మృతి

హుబ్లీ, డిసెంబర్ 25 (పిటిఐ)

ఇక్కడికి సమీపంలోని ఆరురాణి గ్రామంలో నిద్రపోయేముందు వలిగెగడుకొన్ని కట్టెలను రగిల్చి నిద్రపోయిన ఇద్దరు స్త్రీలు ఇంటిలో పొగ కమ్ముకొన్నందువల్ల ఊపిరాడక మరణించారు. ఈ ఇద్దరిలో ఒకరి వయస్సు 18 సంవత్సరాలు. మరొకరి వయస్సు 18 సంవత్సరాలు. వీరిద్దరి బాలను మాత్రం రక్షించి తీసుకొనివెళ్ళి ఆస్పత్రిలో చేర్చారు.

## రామస్వామినాయకర్ భౌతిక కాయానికి అంత్యక్రియలు

మద్రాస్, డిసెంబర్ 25 (పిటిఐ)

వెలూరులో నిన్న మరణించిన ద్రవిడ కజగం నాయకుడు ఇ. వి. రామస్వామి నాయకర్ భౌతిక కాయానికి నేటి సాయంత్రం ఇక్కడ పూర్ణ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

ఇక్కడికి తీసుకువచ్చిన నాయకర్ భౌతిక కాయాన్ని ప్రజల దర్శనార్థమై రాజాజీ హాలులో ఉంచారు. రాజాజీ హాలునుండి ఆయన భౌతిక కాయాన్ని "పెరియార్ థిడల్" వరకు ఊరేగింపుగా తీసుకెళ్ళి ఆ తర్వాత అక్కడి సమాధి చేసారు. శోక సంతప్తులై న లక్షలాది మంది జనులు ఊరేగింపులో పాల్గొన్నారు. పెరియార్ థిడల్ దిక్కు సాగివస్తున్న ప్రజా సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ ఛార్జీ చేయవలసి కాకుండా బాష్పవాయువు కూడా ప్రయోగించారు.

కరుణానిధి, ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. కరుణాలం, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. వీరస్వామి, పత్రికా రంగానికి నాయకుడు శ్రీ కె. కామరాజ్, ప్రభుత్వం సమితకజగం నాయకుని అంతిమ దర్శనం చేసుకున్నారు.

COLLEGE OF
TECHNOLOGY & ENGINEERING
మెట్రో బంగ్లాస్, దాదా గూడెడు, పికాపల్లి * 110, సరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్
ప్రభుత్వంచే గుర్తించబడిన
ఈ దిగువ కోర్సులకు ఉద్యోగస్తులు/నిరుద్యోగులు, పోస్టుద్వారా/స్వయముగా కడుపు పొందుటకు ప్రవేశమున్నది. అప్లికేషన్ ఫారముతోనవో ప్రాస్పెక్టస్ ఖరీదు రు. 2. M. O. ద్వారా రు.2-50.
1 A. M. I. E. — స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A', & 'B'
2 A.M.I.E.T.E (ఎలక్ట్రానిక్స్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B'
3. A.M.Ae.S I. (ఏరోనాటికల్):— పార్టు I, II, & III
4 A.M.I.I.Chem.E. (కెమికల్) :— స్టూడెంట్‌షిప్, పార్టు I & II
5. I.E.R.E. (ఎలక్ట్రానిక్స్ మరియు రేడియో ఇంజినీరింగ్) (U. K.)
ఈ పైకోర్సులన్నీ B. E. డిగ్రీకి సమానము.
6. A.M.I.A.E. (ఆటోమొబైల్):— స్టూడెంట్‌షిప్, సెక్షన్ 'A' & 'B
7. L.C.E., L.M.E., L.E.E. & L.E.C.E :— (ఎల్‌క్ట్రిక్ & వైనర్)
8 A.M.I.M.I. (మోటార్):— పార్టు 'A' 'B' & 'C'
9. Refrigeration & Airconditioning (పూర్తిగా ప్రాక్టికల్స్‌తో)
ప్రవేశ అర్హత:— మెట్రిక్, ఇంటర్‌మీడియట్, డి.యస్.సి., ఇంజినీరింగ్ డిప్లొమా, మెట్రిక్ కానివారు 8,9 రోజులకు అర్హులు.
సౌకర్యములు— ప్రైవేటు, లేబరేటరీ, ప్రాక్టికల్ ట్రైనింగ్ మరియు వర్క్‌షాప్‌వసతి, బారికలు, మధ్యాహ్న భోజనపు స్కాలర్ షిప్పులు.
ఆఫీసు వేళలు— 9 A M TO 1 P.M. & 5 P.M. TO 8 P.M.
Y. S. RAO, B.Sc.(Engg), F.I.E. A.F.I.I. (Retd.) (ప్రిన్సిపాల్) * B. N. REDDY, B.E., M.I.E. చీఫ్ ఇంజినీర్ (Retd.) (ప్రిన్సిపాల్) సికింద్రాబాద్
తరగతులు ప్రారంభమైనవి

CLASSES STARTING FROM TODAY
ADMISSION-ON-FOR-FEW-SEATS-FOR
GOVT. OF INDIA & A.P STATE—
RECOGNISED-DIPLOMAS & DEGREES.
Employed & Unemployed Boys & Girls. Personal & by Post
ADMISSIONS ARE GOING ON FOR LIMITED SEATS FOR THE FOLLOWING COURSES:—
1. GRADUATESHIP (B.E.):— A.M.I.E. (India) Studentship Sec 'A' & Sec 'B' Civil, Mechanical Electrical Mining, Metallurgical, Electronics, Communication & Chemical Engineering.
2. GRADUATESHIP (B.E.):— ELECTRONICS & TELE-COMMUNICATION (A.M.I.E.T.E.) Studentship Sec. 'A' & Sec. 'B' (The students of this College can appear in Sec 'A' and College is having its own up-to date Laboratory for practicals with all modern equipments)
3 GRADUATESHIP (B.E.):— AERONAUTICAL ENGINEERING (India) Part I, II & III
4. GRADUATESHIP (B.E.):— ELECTRONICS & RADIO ENGINEERING (U.K.) I.E.R.E
5. GRADUATESHIP (B.E.)— CHEMICAL ENGINEERING (A.M.I.I. CHEM E.) Studentship Sec. 'A' & Sec. 'B'
6 GRADUATESHIP (B.E.)— METAL ENGINEERING, Part I & II.
All above courses are Recognised by the Govt. of India, A.P & U.P.S.C as equivalent to Indian University Engineering Degrees B.E or B.Tech.
7. GRADUATESHIP: AUTOMOBILE (A.M.I.A.E.) India Studentship Sec 'A' & 'B'
8. AMIMI (India):—Diploma Standard in Automobile Engineering Part 'A' 'B' & 'C'
(For courses 7 & 8 this College in the whole of Andhra Pradesh is the only approved examination centre and is having its own Laboratory for practicals. The College of Engineers offers you an unique opportunity with ample facilities for practical training on Petrol/Diesel Vehicles, Elaborate facilities for Practicals include modern Maching Tools such as Lathes Drilling Machines and Painting, Fabrication, Arc Gas Welding facilities).
9. A.P. STATE BOARD OF TECHNICAL EDUCATION DIPLOMAS:— LCE, LME, LEE & LCRE (Civil, Mech Elect & Communication & Radio Diplomas)
10. GOVT OF INDIA EXAMINATIONS:— RADIO OFFICERS COURSE
11. CITY & GUILDS (LONDON):—Electrical (Equ. to LEE) RADIO & T.V.
12. GOVT. OF A.P. DIPLOMAS: Civil, Electrical & Mechanical
13 DIPLOMA IN AIR CONDITIONING 14. DIPLOMA IN REFRIGERATION.
15 DRAUGHTSMANSHIP:— Civil & Mechanical
16. GOVT OF A.P.:— AGRICULTURAL ENGINEERING
ADMISSION QUALIFICATIONS:—
Matric or SSC or PUC or B.Sc. or Diploma holders with any subjects.
NON MATRIC OR FAILED SSC:— failed SSC or 8th Class passed students can join in Radio Officer's Course. AMIMI (India) Diploma in Air-Conditioning Refrigeration & Draughtsmanship Civil & Mechanical.
FACILITIES AVAILABLE:—
1. Workshop Training under qualified Engineering according to By-laws.
2. Studentship will be arranged in all cases it desired.
3. Rotational Shift candidates can join according to their shifts.
4. Full Technical Library & Laboratory.
5. Hostel for outsiders
6. Scholarships to Scheduled Caste and Girl Students.
7. Postal students are given facilities to attend our Workshop during vacations.
8. Ample opportunities given for Sports
SEATS LIMITED IN EVERY COURSE
Office Hours: 8-00 a.m. to 2-00 p.m & 4-00 p.m to 8-00 p.m Sunday 9-00 a.m to 1-00 p.m
STUDENTS FROM ALL OVER INDIA & ABROAD ARE ON ROLLS
Detailed Prospectus with Admission Form Rs 4-00 Cash or Rs. 5-00 by M.O
ONE OF THE OLDEST & BIGGEST COLLEGE IN INDIA WITH MAXIMUM RESULT TO ITS CREDIT
NOTE: We regret to announce that in other courses the seats are filled up and no further admissions are entertained Only few seats are left in the above mentioned courses Students are advised to contact immediately
Those students who have been already admitted are advised to collect their identification cards as without these cards they will not be allowed to attend the classes.
THE
COLLEGE OF ENGINEERS
RECOGNISED & AFFILIATED TO
The Institution of Automobile Engineers (India), The Institute of Motor Industry (India).
CHIKKADPALLI, HYDERABAD-500020 (A.P.)
WIPEN CHANDER
AMICE (USA) MIMI MIBM (I), CGIA (UK), MIAE (India), Officer-in-charge

## పంచాంగం

బుధవారం, డిసెంబరు 26

స్వస్తిశ్రీ దాంధ్రమాన ప్రమాది నామ సంవత్సర పుష్య శుక్ల విదియ రాత్రి గం. 2-04 నిముల వరకు తదుపరి తదియపూర్వాషాఢ ఉదయం గం. 8-12 నిముల వరకు తర్వాత ఉత్తరాషాఢ, వర్జ్యం సాయంత్రం గం॥ 5-14 నిముల నుండి గం. 7-02నిముల వరకు

దినమంతయూ సర్వ సాధారణముగా శుభము.

ఉదయము కొత్త వ్యాపారముల ప్రారంభమునకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్త్రీకు లేపనాదులకూ, గృహప్రవేశమందు మార్పులకూ శుభము

మధ్యాహ్న సాయంసమయములు క్రీడారతగ సంబంధ విషయములకూ, బహిరంగ సభలకూ శుభము

వ్యాపారరంగం:- వెండి, బంగారములు స్టాకులు, షేర్లు దర హెచ్చును. ప్రతి, జనవరి, మార్చి, మూడు గింజలు, యథాతథముగా నుండును.

# ఆంధ్రభూమి

బుధవారం, 26 డిసెంబర్, 1973

## కార్యవాది పద్ధతి

ముఖ్యమంత్రిగా శ్రీవెంగళరావు గారు ప్రభుత్వ సారథ్యాన్ని చేపట్టి సుమారు రెండు వారాలైంది. పక్షం రోజులలోపునంగా ఏదైనా సాధించడం అటుంచి పరిస్థితుల్ని సమగ్రంగా అవలోకించాలన్నా కష్టం:- వ్యవధి చాలదు:-కాని, పదవి చేపట్టిన మరుక్షణంనుండి శ్రీ వెంగళరావుగారు కార్యవాదికి ఉండవలసిన లక్షణాలు తనకు స్ఫుటంగా ఉన్నాయని అందరికి తోపింపజేసి యత్కించిత్ ఆశా విశ్వాసాలను అంకురింపజేస్తున్నారు:- రెండు వారాలలోనే బహుళంగా కొన్ని సాహస నిర్ణయాలు- పాలసీకి సంబంధించినవి తీసుకొని దక్షతనిరూపించుకున్నారు:- ఇల్లలుకగానే పండుగ కాదన్న మాట వాస్తవమేగాని గతంలో ఆ మాత్రంకూడా జరగలేదు కదా! పదవిలోకి వచ్చాక దాని పట్ల ధ్యేయంగా భావించి విందు వినోదాలతోనూ, సన్మాన స్వీకారాలతోనూ కాలక్షేపం చేయడం ఇంతవరకు పెద్దలు అనుసరిస్తూ వస్తున్న సంప్రదాయం:-వెంగళరావుగారు అలా కాకుండా వెంటనే కార్యక్షేత్రంలో దూకి ముఖ్య విషయాలు ఒక్కటొక్కటిచక్కబెడుతున్నారు:- ఓం ప్రథమం రాష్ట్రంలోని ఆహార ఉపయోగాలన్నింటిని తుడిచివేసి మొత్తం రాష్ట్రాన్ని ఒకే ఆహార మండలంగా స్థిరీకరించారు:- అత్యంత శ్లాఘనీయ నిర్ణయమది;—ఆ మేరకు ఆహార ధాన్యాల రవాణాలో ముప్పాతిక భాగం అవినీతినుతుడిచివేసారు:- అన్ని వర్గాలవారూ సంతోషించిన నిర్ణయమది:-అటువంటివే సరైన నిర్ణయాలు మరి కొన్నింటిని తీసుకోవడానికి వెంగళరావుగారెన్నడూ వెనుకాడలేదు:- మొన్న మంత్రిమండలి సమావేశమై రాష్ట్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని కేంద్రోద్యోగుల కరువుభత్యంతో సమానంగా పెంచుతూ నిర్ణయంతీసుకుంది:- ఇది ఎన్నడో జరగవలసిందిగాని జరగలేదు మరి:-వెంగళరావు వంటి పరిపాలనా దక్షుడు వచ్చేక సమస్య నిరీక్షించింది- ఈ నిర్ణయంవల్ల ఐదున్నర లక్షల ఉద్యోగులకు తన్మాత్రం సహాయం చేకూరింది:-అధిక ధరల బెడద పూర్తిగా వైదొలగదుగాని ఎక్కడికక్కడసంతోషించాలిగదా! భత్యాన్ని ఇలా పెంచడంద్వారా ప్రభుత్వానికి సాలీనా 18 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చవుతాయి:-ఈ రోజుల్లో ప్రభుత్వాలకు అదేమంత పెద్ద మొత్తంకాదు:- ఇదంతటికీ ఉద్యోగులకు నేటి వరకు న్యాయం చేకూరలేదంటే ఏమనుకోవాలి? ఇన్నాళ్లకు వారి కోర్కె ఫలించినందుకు ఉద్యోగులందరూ సంతోషించారు:-

ఉద్యోగులపట్ల తన సద్భావాన్నీ, ఔదార్యాన్నీ క్రియారూపంలో చూపించారు గనుక ఉద్యోగులందరూ ఆయనతో సంపూర్ణంగాసహకరించి ఆయన ధ్యేయసాధనా కృషిలో నిండుగా తోడ్పడటం వారి కనీస కర్తవ్యం:-అవినీతి రహితమైన పరిపాలన నెలకొల్పడం కోసం తన సర్వశక్తులూ ధారపోస్తానని శ్రీ వెంగళరావుగారు రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చారు:-మన పరిపాలనా యంత్రాంగం అవినీతి భరితమైనదని ఆబాలగోపాలానికి తెలుసు:- ఆద్యంతం తృప్తితో నిండిపోయింది:-అసమర్థత, నిర్లక్ష్యం, అహంకారం, దట్టంగా కమ్ముకున్నాయి:-వాటన్నింటినీ పరిహరించి యంత్రాంగాన్ని ప్రక్షాళితం చేయడానికి భీమ బలుడు కావాలి:-దేశావసరాలకు ఉపయోగించని ప్రభుత్వ యంత్రాంగంవల్లనే మన ఆర్థిక ప్రగతి కుంటుపడి ప్రజాశికాధ్యేయాలన్నీ దెబ్బతింటున్నాయి:-అభివృద్ధికార్యక్రమాల పెట్టుబడులన్నీ కరిమింగిన వెలగపండువలె హరించిపోతున్నాయి:-అట్టడుగు గుమాస్తా నుండి చిట్టచివరి ఆఫీసరువరకు అంగరికీ ప్రజలంటే నిరాదరణ:-సాంఘిక బాధ్యత శూన్యం: పనిపట్ల అరుచి:- యంత్రాంగాన్ని సరిదిద్దడం ఎలా? మన పాలనా వ్యవస్థలో మరొక దారుణమైన లోపం ఉంది:-సమర్థుల్నీ, నిజాయితీ పరుల్నీ సముచితంగా ప్రోత్సహించడానికిగాని, వారిని సత్కరించడానికిగాని, అవినీతి పరుల్నీ అసమర్థుల్నీ శిక్షించడానికిగాని నేటి వ్యవస్థలో అవకాశం లేకుండా పోయింది:- అందువల్ల సమర్థులకూ, నిజాయితీ పరులకూ, నిస్పృహ రావడం సహజం:-అవినీతి పరులు విజృంభించడం అంతకంటే సహజం-ఈ లోపాన్ని పరిహరించే విధంగా రూల్సు సవరిస్తేగాని, ప్రభుత్వ యంత్రాంగం బాగుపడదు:- వారివారి పీఠాలలో పాతుకుపోయి, వేళ్లతన్నిన ఉన్నతాధికారులను వెంటనే కదిపి, కుదిపి, ఉతికి రూడించారు:-శ్రీ వెంగళరావుగారిది కార్యవాదులపద్ధతి - శ్రీకారం చుట్టారుగనుక ఇలాగే ముందుకు సాగుతారని ప్రజలు ఆశిస్తున్నారు:-

# కార్మికుల సమ్మెతో నాగపూర్‌కు రైళ్ళు, బస్సు సౌకర్యాల స్తంభన

నాగపూర్, డిసెంబర్ 25 (పి టి ఐ)

రేషన్ కోటా పెంచాలని కోరుతూ రైల్వే, రోడ్డు రవాణా సిబ్బంది సమ్మె చేయడంతో నాగపూర్‌కూ, ఇతర ప్రాంతాలకూ మధ్య నేడు రైల్వే, రోడ్డు మార్గాలలో రాకపోకలు స్తంభించిపోయాయి.

ఒక్కొక్కరికి నెలకు 12 కిలోల మేర ఆహార ధాన్యాలు సరఫరా చేయాలని కోరుతూ రైల్వే ఉద్యోగులు గత ఆదివారంనాడు సమ్మె చేస్తున్నారు.

రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు చెందిన 400 బస్సులూ నేడు నడవలేదు. బొంబాయి మెయిల్ రైళ్ళు మాత్రమే నేడు నాగపూర్ గుండా పోయాయి. ఆ రెండు రైళ్ళుకూడా ఎన్నో గంటలు ఆలస్యంగా వచ్చి, విపరీతమైన పోలీస్ కాపలాతో కానీ వెళ్ళలేకపోయాయి.

సమ్మె విరమించవలసిందని కార్మికులకు రోడ్డు రవాణా కార్పొరేషన్ అధికారులు ఎంత నచ్చజెప్పి యత్నించినా ప్రయోజనం లేకపోయింది. రేషన్ కోటా పెంచడం సాధ్యపడదని నాగపూర్ జిల్లాకు చెందిన శాసన సభ్యుల ప్రతినిధి వర్గానికి దివిజనల్ కమిషనర్ చెప్పారు. అయితే వారి అభ్యర్థనను ప్రభుత్వానికి అందజేయడానికి మాత్రం ఆయన అంగీకరించారు.

## ఇంధనంగా ఆల్కహాల్

న్యూయార్క్, డిసెంబర్ 26

ఆల్కహాల్ (సారాయం) కొత్త మిశ్రమం కారు డ్రైవింగులో బాగా సహాయకారి కావచ్చు. ఈ సారాయం మనుషులు తాగేదికాదు; కారకు వాడేది. దీన్ని "గేసోహాల్" అంటారు. దీనిలో 90శాతం సీసం లేని పెట్రోలు; పదిశాతం ధాన్యాదుల నుండి తయారయ్యే సారాయం కలిసి ఉంటాయి. మామూలు పెట్రోలుతో నడిచే ఏ కారుకైనా దీన్ని వాడవచ్చు.

ఈ కొత్తఇంధనాన్ని బెబ్రాస్కా-రాష్ట్రం (అమెరికా)లో విస్తారంగా పరీక్షించారు. రెండు రాష్ట్ర ప్రభుత్వ లారీలను, మూడు కార్లను గేసోహాల్‌తో 3లక్షల మైళ్ళు నడిపిన తరువాత, దీనికి సంబంధించిన ఒక రాష్ట్ర ప్రభుత్వ ఉపసంఘం సమర్పించిన నివేదిక ప్రోత్సాహకంగా ఉన్నది.

కార్లలో అదనమైన అరుగుదల ఏమీ కనపడలేదు. మైలేజి మామూలుపెట్రోలుకి సమంగానో, కొంచెం ఎక్కువగానో వచ్చింది. గేసోహాల్‌ని ఇంకా అమ్మకానికి పెట్టలేదు. త్వరలోనే నెబ్రాస్కాలో దీని అమ్మకాలను ప్రోత్సహించవచ్చుననుకొంటున్నారు.

## 30న నగర గంగపుత్ర మహాసభ

హైదరాబాద్, డిసెంబర్ 25

శ్రీ కె. లక్ష్మణ్‌రావు అధ్యక్షతన గల నగర గంగపుత్ర సంఘం ఏడవ మహాసభలు ఈనెల 30వ తేదీన ఖైరతాబాద్‌లోని ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్‌నిలోజరుగుతాయి.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, మంత్రి జి. రాజారామ్ మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ఈమహాసభలో పాల్గొంటారు.

## ఆది, సోమవారాలలో ఫ్రీప్రెస్‌జర్నల్ పేజీలు తగ్గిస్తున్నట్టు ప్రకటన

బొంబాయి, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

న్యూస్‌ప్రింట్‌ను ఆదాచేసుకొనే నిమిత్తం ఫ్రీ ప్రెస్ జర్నల్, దానికి సంబంధించిన ఇతర పత్రికలూ, ఇకమీదట ఆది, సోమవారాలలో తక్కువపేజీలతో వెలువడతాయి.

ఫ్రీప్రెస్ గ్రూపు పత్రికల ప్రచురణ కర్తలైన ఇండియన్ నేవల్ ప్రెస్ (బొంబాయి) లిమిటెడ్ చైర్మన్ జైకుమార్ కర్నాని పైవిషయం నేడు ప్రకటించారు.

న్యూస్‌ప్రింట్ సమస్య నానాటికీ తీవ్రమవుతున్నదని ఆయన చెప్పారు. వారంలోని అన్ని రోజులూ, అన్ని పత్రికలను ప్రచురించడం నానాటికీ కష్టమై పోతున్నదని కూడా ఆయన చెప్పారు.

వారానికి ఒకటి లేక రెండు రోజులు తక్కువ పేజీలు వేయడం లేదా వారానికి ఒక రోజు అన్ని పత్రికల ప్రచురణనూ ఆపివేయడమే తప్ప మరో మార్గంలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు.

ఆది, సోమవారాలలో తక్కువ పేజీలు వేయాలని నిన్నటిసమావేశంలో డైరెక్టరులు బోర్డు నిర్ణయించినట్టు శ్రీకర్నాని చెప్పారు

## కాకినాడలో కాకాని వర్ధంతి

కాకినాడ, డిసెంబర్ 25 (పి.టి ఐ)

తూర్పుగోదావరిజిల్లా యువజనసమాఖ్య పక్షాన నేడు కాకినాడలో కాకాని వెంకటరత్నం ప్రథమ వర్ధంతిసభ జరిగింది.

సమాఖ్య అధ్యక్షుడు శ్రీ నూకలరాధ ఈ సభలో ప్రసంగిస్తూ ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో పాల్గొన్న యువకులు విద్యార్థులపైగల కేసులను ఉపసంహరించాలని నిర్ణయించినందుకు ముఖ్యమంత్రి వెంగళరావును అభినందించారు ఉద్యమంలో మరణించినవారి కుటుంబాలకు ఉదారంగా సహాయం చేయాలనికూడా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

మృతవీరుల స్మారక స్తూపం నిర్మాణానికి శాసనసభ్యురాలు శ్రీమతి జి. కమలాదేవి శంకుస్థాపన చేసారు.

# చలిగాడ్పులవల్ల బీహార్‌లో 129 మంది మృతి

పాట్నా, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

దాదాపాగ్ జిల్లాలో ఆరుగురు, భాగల్పూరు జిల్లాలో ఆరుగురూ మరణించడంతో బీహార్‌లో చలిగాడ్పులవల్ల మృతి చెందినవారి సంఖ్య నేడు 129కి పెరిగింది.

హజారీబాగ్ పట్టణంలోనే నలుగురు మృతి చెందారు బార్కాగామ్ జిల్లాకు లోనరి ఇద్దరు మృతి చెందినట్టు ఆజిల్లానుండి అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది.

విపరీతంగా మంచుకురవడంవల్ల బంగాళాదుంప, పప్పుధాన్యాలు, బటానీలు, ఇతర కూరకాయలతోటలు దెబ్బతిన్నాయి. దాంతో కూరల ధరలు మరింత పెరిగిపోయాయి.

భాగల్పూర్‌జిల్లాలో మరణాలు సంభవించినది గత నాలుగు రోజులలోనే-వారం దిరూ పిల్లలూ, వికుకులేనని తెలిసింది.

## ముఖ్యమంత్రికి నందికొట్కూరు తాలూకా రైతుల విజ్ఞాపన

హైదరాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

కర్నూలు జిల్లా నందికొట్కూరు తాలూకకు చెందిన రైతులు రెండు వందలమంది ఈనెల 28వ తేదీన ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును, ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని కలుసుకొని, రాబీ పంటకు కె. సి. కాలువ నుండి నీరు విడుదలకై విజ్ఞప్తి చేశారు. రైతులపై విధించిన జరిమానాలను మాఫీ చేయాలని కూడావారు కోరారు.

విధాన పరిషత్ సభ్యులు శ్రీ బి శేషశయనరెడ్డి, మాజీ శాసన సభ్యులు శ్రీ పి. వెంకటకృష్ణారెడ్డి, ఆత్మకూరు పంచాయతీ సమితి అధ్యక్షులు జి. నాగలక్ష్మీరెడ్డి రైతుల బృందానికి నాయకత్వం వహించారు.

వారుచెప్పిన విషయాలను ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి సావధానంగా ఆలకించి, అభ్యర్థనలను పరిశీలించకలమని హామీ ఇచ్చారు.

# ఆంధ్రాబ్యాంకుస్వర్ణోత్సవాలు

(1వ పేజీ తరువాయి)

వింధ రాష్ట్రపతి అభిప్రాయపడినారు.

ఆర్థికంగా మనదేశం ఎనుకబడిఉన్నందున ఏ కార్యక్రమాన్ని రూపొందించినా అంగబలాన్ని అధికంగా వినియోగించుకొనేలా ఉండాలని అంగబలాన్ని సరిగా, పూర్తిగా వినియోగించుకోవడంపైనే దేశం సరియైన పాతిపదికపై అభివృద్ధిచెందగలదని ప్రసుతం సంపన్న దేశాలుగా ఉన్నవి ఈప్పటికీనే అభివృద్ధిని సాధించాయని రాష్ట్రపతి వివరించారు. జపాన్ లఘుపరిశ్రమల పాతిపదికగానే తేలికరకం యంత్రాలతో అంగబలాన్ని వినియోగించుకొనడం ద్వారా అభివృద్ధినిసాధించుకున్నదని శ్రీ వి. వి. గిరి తెలిపారు.

దక్షిణ భారతానికి ఆంధ్రదేశం ధాన్యాగారమని, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన అన్ని హంగులు వసరులు ఉన్నాయని ప్రజలు పొదుపుగా వ్యవహరించి డబ్బును నిలువ చేసుకొనేలా చేయాలని సంపన్నుల యువరైతుల వదకల మిగులు ధనాన్ని ఆకర్షించి అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడాలని రాష్ట్రపతి సూచించారు.

రాష్ట్రపతి తొలుత ఆంధ్రాబ్యాంకుతో తమకుగల సన్నిహిత సంబంధాలను వివరించారు. ఈ బ్యాంకు స్థాపకులగు స్వర్గీయ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారిని కొనియాడారు. ఆయన స్వాతంత్ర్యోద్యమంలో ప్రధాన పాత్రను వహిస్తూనే ఈ బ్యాంకును స్థాపించి అభివృద్ధి పథంలో నిలిపారని రాష్ట్రపతి పేర్కొన్నారు.

### రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ఆంధ్రబ్యాంకు సేవలు

ఈ కార్యక్రమానికి అధ్యక్షతవహించిన కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ. రామురామయ్య ఆంధ్రబ్యాంక్ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ప్రధానంగా తోడ్పడినదనిఅన్నారు. పెక్కు పరిశ్రమలు ఏర్పడటానికి ఆంధ్రబ్యాంకు ఇచ్చినసహాయాన్ని ఆయనవివరించారు.

స్వర్ణోత్సవాల సందర్భంగా ప్రచురించిన విశేష సంచికను రాష్ట్ర ముఖ్యమంత్రి వెంగళరావు విడుదల చేశారు. రైతులకు వ్యవసాయ కార్మికులకు ఆర్థికంగాతోడ్పడే పథకాలను కాక స్వయం ఉపాధి కల్పన పథకాలనుకూడా ప్రభుత్వంప్రారంభించినదని బ్యాంకులు ప్రత్యేకంగా ఆంధ్రబ్యాంకు ఈపథకాలకు ఉదారంగా తోడ్పడాలని ఆయన కోరారు.

తొలుత బ్యాంక్ చైర్మన్ కె.కే. నారాయణ తమ స్వాగత ప్రసంగంలో బ్యాంకు ఏవిధంగా అభివృద్ధిని సాధించుతున్నదో వివరించారు. దీనిశాఖలు 305 ఉన్నాయని మూడేళ్లక్రిందటి సిబ్బందికలదని లక్ష పరిశ్రమలు ఏర్పడేవారికి తోడ్పడుతున్నదని ఆయన తెలిపారు. బ్యాంకు జనరల్ మేనేజరు ఎం. వి. సుబ్బారావు ఆహ్వానితులకు కృతజ్ఞతలు అందజేశారు.

### సామాన్య ప్రజలకు తోడ్పడాలని ప్రధాని సందేశం

బ్యాంకులు పాతకాలపు బురోక్రటిక్ పద్ధతులను మానాలని ప్రజలకు సేవచేయాలని ఆంధ్ర బ్యాంకు స్వర్ణోత్సవాల సందర్భంగా పంపిన సందేశంలో ప్రధానిశ్రీమతి ఇందిరాగాంధీ పేర్కొన్నారు.

బ్యాంకులు ప్రజలలో పొదుపు అలవాట్లను పెంచి ఆదిశగా సేకరించే నిధులను సాంఘికఅభివృద్ధికి తోడ్పడే ఉత్పత్తి కార్యక్రమాలకు వినియోగించాలనిబ్యాంకుల జాతీయకరణ ద్వారా గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని సామాన్య ప్రజలకు వాటిని సన్నిహితం చేసినదని ప్రధాని ఆ సందేశంలో తెలిపారు.

## చమురు కొరత

(1వ పేజీ తరువాయి)

త్వం ఇంతకుముందు కోరింది.

### ధరల సమస్యే ప్రధానం

న్యూఢిల్లీ: చమురు ఉత్పత్తిని పెంచి కొంత పెంచాలని పర్షియన్ సింధుశాఖ రాజ్యాలు నిర్ణయించడం హర్షదాయకమనీ, అయితే దానివల్ల ఇండియావంటి వర్ధమాన దేశాలకు లాభం ఉండక పోవచ్చని ఢిల్లీలోని పెట్రోలియం వర్గాలవారు అభిప్రాయపడ్డారు.

వర్ధమానదేశాల సమస్యల్లో క్రూడ్ ఆయిల్ ధర విపరీతంగా పెరగడమేతప్ప లభించకపోవడం కాదని వారు అన్నారు.

ఉత్పత్తిలో ఏమాత్రం కోత విధించని ఇరాన్‌నుండి భారతదేశం తనకు వలసిన క్రూడ్ ఆయిల్‌లో మూడింట రెండువంతుల మేర సరఫరా చేసుకుంటుంది. నెదీ అరేబియానుండి 885 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ సరఫరా అవుతుంది.

ఆసరఫరాలో ఎట్టికోత ఉండని ఆ ప్రభుత్వం స్పష్టం చేసింది. కాబట్టి, ఇండియాకు సంబంధించినంతవరకూ, చమురు లభించడమనేది సమస్యకాదనీ, ధరదేననీ వారు అన్నారు.

హెచ్చించిన ధరల పరిణామం, ఇండియా దిగుమతి చేసుకొనే క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్ ఒక్కంటికి సుమారు పదిడాలర్లవుతున్నది.

క్రూడ్ ఆయిల్ సరఫరా అధికమైతే జపాన్‌నుండి సంపన్నరాజ్యాలకు లాభదాయకమని వారు భావిస్తున్నారు.

## కృష్ణాజలాలపై అవార్డు

(1వ పేజీ తరువాయి)

యంత్రాంగానికి కృష్ణాజలాలలో తమకు ఎక్కువ వాటాకోసం రాష్ట్రాలు తమ వాదనను తెలియపరచవచ్చునని కూడా ట్రిబ్యునల్ పేర్కొన్నది.

కృష్ణా జలాల పంపిణీ గురించి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఉత్పన్నమైన వివాదాలు చర్చల ద్వారా పరిష్కారం కాందున 1969 ఏప్రిల్‌లో కృష్ణానదీ జలాల ట్రిబ్యునల్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంతర్‌రాష్ట్రనదీ జలాల వివాదాల చట్టం నిబంధనల క్రింద నియమించిన ట్రిబ్యునల్‌కు సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఆర్.ఎస్. భగవతిని అధ్యక్షుడుగా, మరి ఇద్దరు న్యాయమూర్తులను సభ్యులుగా నియమించారు.

మూడు రాష్ట్రాలు తమవాదనను, ప్రతివాదనను ట్రిబ్యునల్‌కు వివరించాయి. స్థానిక పరిస్థితులను ఇరిగేషన్, విద్యుదుత్పాదక పథకాల అవసరాలనుస్వయంగా పరిశీలించే నిమిత్తం ట్రిబ్యునల్ సభ్యులు కృష్ణానదీ లోయలో విడిది ప్రదేశాలను సందర్శించారు.

రెండు సంపుటాలలో ఉన్న ట్రిబ్యునల్ వివేచిక మొత్తం 101 పేజీలతోకూడి ఉన్నది. అనుబంధాలు, మ్యాపులు మరో 186 పేజీలతో కూడి ఉన్నాయి.

కృష్ణాజలాలవినియోగంపై మహారాష్ట్ర కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య చాలా కాలంగా ఉన్న వివాదం ట్రిబ్యునల్ అవార్డుతో ముగిసినందని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె.సి. పంత్ అవార్డును పత్రికలకు విడుదలచేసిన సందర్భంలోచెప్పారు. అనిశ్చితపరిస్థితి సమసిపోయిందనీ, మూడురాష్ట్రాలు తమకు నిర్ణయించిన వాటామేరకు కృష్ణా జలాలను వినియోగించుకొవడానికి సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

# జీవనవ్యయ సూచిక ప్రకారం పింఛను హెచ్చింపు అందరికీ వర్తింపజేయాలని అభ్యర్థన

సికింద్రాబాద్, డిసెంబర్ 25

ఈ సంవత్సరం జనవరి 1వ తేదీ తరువాత పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పింఛనులో జీవన వ్యయ సూచికలో ప్రతి 16 పాయింట్ల పెరుగుదలకు పింఛను ఐదు శాతం కాని ఐదు రూపాయలు పెంచాలని మూడవ పేకమిషన్ చేసిన సిఫార్సును రైల్వే శాఖలో ఈ సంవత్సరం 1వ తేదీకి ముందు పదవీ విరమణ చేసిన వారికికూడా వర్తింపజేయాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. బి. గిరి ఇటీవల రైల్వే శాఖ ఉపమంత్రి మహమ్మద్ పఠిఖురేషికి విజ్ఞప్తి చేసారు.

పింఛనుదార్లు ఎక్కువ సంఖ్యలో ఉన్న చోట్ల ప్రత్యేకంగా పింఛను చెల్లింపు కేంద్రాలు నెలకొల్పాలని శ్రీ ఎన్. బి. గిరి విజ్ఞప్తి చేసారు.

# జనపాక్యం

## కొలనుపాక గ్రామ సమస్యలు

అయ్యా,

మా కొలనుపాక గ్రామము భువనగిరి తాలూకాలో చేరివున్నది. ఈ గ్రామము చరిత్రాత్మకమైన పుణ్యస్థలము ఈ గ్రామములో పురావస్తుశాఖవారు పురావస్తు ప్రదర్శనశాల ఏర్పాటుచేసినారు.

ఈ గ్రామము ఆలేరునుంచి సిద్దిపేటకు వెళ్లే రోడులో కలదు. ఆలేరు స్టేషనుకు నాలుగుమైళ్లలోకలదు. గ్రామములో సుప్రసిద్ధ జైన ఆలయమువరకు తారురోడ్డు కలదు అదే విధముగా పురావస్తుశాఖ ప్రదర్శనశాలవరకు తారురోడ్డువేసే దాలా బాగా వుంటుంది. కారులో టూరిస్టుబస్సులలో వచ్చేయాత్రికులకు ఏమీ ఇబ్బంది లేకుండా ఉంటుంది కావున పభుత్వం ఇది గ్రహించి తొందరలోనే తారురోడ్డు నిర్మిస్తారని కోరుతున్నాను.

పురావస్తు ప్రదర్శనశాల వెనుకనే 'పెంజెరువు' కలదు. ఆ చెరువు కాలువ బాగుచేసి పడుగు, తూము బాగుచేసే ఎట్టి పరిస్థితులోను మా గ్రామములో నీళ్ళబెడద ఉండదని, వీధి ఇంజనీరుకు దరఖాస్తులు పెట్టినా ఏమీచర్య తీసుకోలేదు.

కావున ప్రభుత్వము తగు చర్య తీసుకోవలసిందిగా మనవి

మంగు కిషన్‌రావు

కొలనుపాక.

* * *

## నగర పౌరులకు చౌకీచాలని రేషన్

అయ్యా,

జంట నగరాలలో రేషన్ కార్డులపై సరఫరా చేస్తున్న బియ్యం ఒక కుటుంబానికి వారంరోజులకు మాత్రమే సరిపోతున్నాయి. మిగిలా మూడువారాలకు సరిపోయే రేషన్ బ్లాకులో కొనుక్కోవలసి రావడంవల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబీకులు పెక్కు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ధరలు మండి పోతున్న ఈరోజులో కూలీనాలీ చేసుకొని బతికే వారు, చౌకీలాని జీతాలవారు ఆధికధరలు చెలించి బ్లాకులో బియ్యం, లేదా గోధుమలు కొనుక్కోలేరు కాబట్టి ప్రతి కుటుంబానికి నెలకు సరిపోయే రేషన్‌ను సరఫరా చేయడమే కాకుండా బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను.

జి. వెంకటస్వామి

పంజాగుట్ట.

* * *

## కోఆపరేటివ్ శిక్షణ పరీక్ష ఫలితాలు

అయ్యా,

కోఆపరేటివ్ ట్రైనింగ్‌బోర్డు(జూనియర్ ఆడిషియల్స్) పరీక్షలు అక్టోబర్ 18నాటికి పూర్తి అయినవి. ఇప్పటికి రెండునెలలు గడచిపోయినది. అయినా ఫలితాలు ఇంకా ప్రకటించలేదు. వానికై మేమంతా ఎదురు చూస్తున్నాము. సత్వరముగా ఫలితములు ప్రకటించుట ఎంతైనా ఉచితము.

ఒక బ్రెయినీ

హైదరాబాద్

# నగరంలో నేడు

సాయంత్రం 5-30 గంటలకు సుల్తాన్ బజార్‌లోని శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు మందుముల రామచంద్రారావు సంతాప సభ జరుగుతుంది. రాష్ట్రహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, శ్రీ టి. హయగ్రీవాచారి, శ్రీ రాజబహదూర్ గౌడ్ తదితరులు ప్రసంగిస్తారు.

# గుంటూరు జిల్లాలో పేదలకు భూమి పంపిణీ

గుంటూరు, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

గుంటూరు జిల్లాలోని దిండి, గంగాధిపాలెం, ఆదావుల దీవి గ్రామాలకు చెందిన భూవసతి లేని 144 మంది పేదలకు 152 ఎకరాల భూమిని కలెక్టర్ దంద్రయ్య నేడు పట్టాలు పదానం చేసారు.

రేపల్లెపట్ట జరిగిన ఒక సభలో ఆ పట్టాలు ఇచ్చారు.

ఆదావుల దీవి, సింగు పాలెం గ్రామాలకు చెందిన 60 మందికి ఇళ్ళ స్థలాల పట్టాలు కూడా పంపిణీ చేసారు. ఒక్కొక్కరికి మూరు నుండి ఐదు సెంట్లవరకూ ఇళ్ళ స్థలాలు లభించాయి.

# కోహుటెక్ తోకచుక్క

అప్పుడప్పుడు భూగోళ వాసులకు వియన్మండలంలోఒక విచిత్రవస్తువు దర్శనమిస్తుంటుంది. ఈవిచిత్ర వస్తువు సౌరవస్త్ర అంచులనుండి కనపడుతుంది. ఇది మనీభవించిన వాయుగోళం (లేదా మలిన హిమగోళం) వంటిది. అదే ఆకాశంలో కనపడే తోకచుక్క.

ఇప్పుడు మనకు కొహుటెక్ అనే ఒక తోకచుక్క దర్శనమివ్వబోతున్నది. అమెరికాలో శాస్త్రజ్ఞులు, ముఖ్యంగా స్కైలాబ్ కార్యక్రమంలో పనిచేస్తున్న ఇగోళ భౌతిక శాస్త్రజ్ఞులు దీని అపూర్వ దర్శనంకోసం ఎదురుచూస్తున్నారు.

పూర్వకాలంలో తోకచుక్కలను దుశ్శకునాలుగా పరిగణించేవారు. దేవతలు వీటిని పంపేవారన్న మూఢ నమ్మకం ఉండేది. నేటి విజ్ఞానం ఈ నమ్మకాన్ని పటాపంచలు చేసింది. ఇప్పుడు దర్శనమివ్వబోతున్న కొహుటెక్ తోకచుక్కను 1978 మే లోనే అది బృహస్పతి గ్రహాన్ని పరిభ్రమిస్తున్నప్పుడే పసిగట్టారు. ఈ తోకచుక్క 1974 జనవరి 15వ తేదీనాటికి భూమికి అతి సమీపానికి వస్తుంది. అప్పుడిది భూగోళానికి 7 కోట్ల 50 లక్షల మైళ్ళ దూరంలో (మనకు హానికరం కానంత దూరం) ఉంటుంది.

కొహుటెక్ మానవజాతికి దుశ్శకునమేమీ కాదు పైపెచ్చు ఇంతవరకు ఏ వ్యోమనౌకగాని వెళ్ళిఉండని సుదూర అంతరిక్షంలోని విశేషాలను పరిశీలించగల అద్భుత అవకాశం దీనిద్వారా శాస్త్రజ్ఞులకు కలుగబోతున్నది. నిజానికి తోకచుక్కలు ఉల్కాలకంటేలేదు, చంద్రుని నుంచి తెచ్చిన మచ్చులకంటేలేదు ప్రాచీనమైనవి. 4600 కోట్ల సంవత్సరాల క్రితం సౌరవ్యవస్థ ప్రారంభదశనాటి పరిణామాలకు తోకచుక్కలు ప్రమాణాలుగా ఉన్నాయి.

జాతీయ విమాన వ్యోమ పరిశోధనసంస్థ (నాసా) ఆధ్వర్యాన అమెరికన్ శాస్త్రజ్ఞబృందం ఒకటి ఈతోకచుక్క పరిశోధనకు ఒకపెద్ద పథకాన్ని తలపెట్టింది. ఈ పథకం పేరు "అపరేషన్ కొహుటెక్" ఈపథకంపరంగా భూతలంనుండి, కృత్రిమ ఉపగ్రహాల నుండి, రాకెట్ల నుండి ఈతోకచుక్కను పరిశోధించటం జరుగుతున్నది. ఇప్పుడు కొనసాగుతున్న మూడవస్కైలాబ్ యాత్రను కొన్ని రోజులపాటు వాయిదా వేసింది కూడా ఇందుకే. తోకచుక్క బాలా కాంతివంతంగా ఉన్నప్పుడు స్కైలాబ్‌లోని వ్యోమగాములు దీని ఫోటోలు తీస్తారు.

కొహుటెక్ ఒక్క శాస్త్రజ్ఞుల సొత్తు మాత్రమేకాదు. భూలోకవాసులందరూ దీన్ని మామూలు కంటితో చూడగలరు. ఈ తోకచ

# కొన్నేళ్ళపాటు సమ్మెలు లాకౌట్లకు స్వస్తిచెప్పాలని కేంద్రమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ.)

మనదేశం ఇతోధికంగా ఉత్పత్తిచేసి, పురోగమించాలంటే, రానున్న కొన్ని సంవత్సరాలపాటు సమ్మెలు, లాకౌట్లకు స్వస్తి చెప్పాలని పార్లమెంటరీ వ్యవహారాల కేంద్ర మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడిక్కడ సూచించారు.

ప్రెస్ రిపోర్టర్స్ గిల్డ్ గోష్ఠిలో మాట్లాడుతూ, ఇక్కడ యుద్ధాన్ని మినహాయించి దేశం అత్యంత క్లిష్టపరిస్థితి ఎదుర్కొంటున్నదనీ, ఎట్టి పరిస్థితులలోను ఉత్పాదన దెబ్బతినకుండా నివారించే పద్ధతులను కార్మిక సంఘాల నాయకులు రూపొందించాలనీ శ్రీ రఘురామయ్య అన్నారు.

దేశ ప్రజల సమైక్యంగా ఉండడం ప్రజాస్వామ్య పౌరుకతలో వారికి విశ్వాసం ఉండడం దేశ మహనీయత అనీ ఇది పెక్కు సందర్భాలలో రుజువైనదనీ ఆయన అన్నారు. దేశంలో ఉత్పన్నమయే సమస్యలను ప్రజాస్వామిక పద్ధతుల ద్వారా పరిష్కరించుకోవాలనీ సమ్మెలు, లాకౌట్ల ద్వారా ప్రస్తుతపు ఇబ్బందులు పరిష్కారం కావాలనీ ఆయన అన్నారు. ఇతోధికంగా ఉత్పత్తి చేయడం ద్వారా మాత్రం సమస్యలు పరిష్కారం కావాలని ఆయన అన్నారు.

విదేశీ ప్రభుత్వంతో పోరాడడం లేదనీ విషయం ప్రజలు గ్రహించాలనీ మన దేశం ప్రజాస్వామ్యానికి అగ్రగామిగా యావత్ప్రపంచం వా విన్న న్నదనీ అందుచేత స్వల్పవిషయాలను గురించి, దేశ ప్రజలు వివాదాలకు పాల్పడరాదనీ, యుద్ధాలలో పరాజితమైన జర్మనీ, జపాన్ దేశాలు ఎన్నో ఇక్కట్లను అధిగమించి సంపన్నమైనాయనీ, వాని నుండి భారత దేశం నేర్చుకోవలసిన గుణపాఠం ఉన్నదనీ ఆయన వివరించారు.

1952లో రాజకీయరంగంలో ప్రవేశించినప్పటి నుండి తాను రెండు విషయాలు తెలుసుకొన్నాననీ, పార్టీకి, నాయకత్వానికి విశ్వాసపాత్రంగా ఉండడం, దేశ ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల దృఢమైన నమ్మకం కలిగి ఉన్నారనీ గ్రహించడం ఆ రెండు అంశాలనీ ఆయన అన్నారు.

పార్టీకి, నాయకత్వానికి విశ్వాసపాత్రగా ఉండడంకన్నా మించినదేమీ లేదనీ, తాత్కాలిక ఆవేశాలకు లోనుకావడం విషాదకరమనీ అభిప్రాయభేదాలుంటే పార్టీలో అంతర్గత పోరాటం జరుపవచ్చుననీ, పార్టీని తిప్పివేయలేకపోతే వైదొలగడం మంచిదని ఆయన అన్నారు.

ఏలేశ్వరుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ, పార్లమెంటు చర్చల్లో ఏదోకొంత రికే అవకాశం లభిస్తుందనుకోవడం పొరపాటనీ ఆయన వివరించారు.

ఆ యా పార్టీల సంఖ్యాబలాన్నిబట్టి సమయం కేటాయించడం జరుగుతుందనీ ఆయన అన్నారు. ముఖ్యమైన సమస్యలపై అన్ని రకాల అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి అవకాశం లభిస్తుందనీ ఆయన అన్నారు.

గిల్డ్ అధ్యక్షుడు శ్రీ పి. వి. ఆర్. శర్మ మంత్రికి స్వాగతం చెప్పారు.

## దినేష్ సంజాయిషీపై కాంగ్రెస్ క్రమశిక్షణా సంఘ నిర్ణయంవాయిదా

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

కాంగ్రెస్ కేంద్ర క్రమశిక్షణా వ్యవహారాల సంఘంనిన్న ఇక్కడ సమావేశమైనూ విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ దినేష్‌సింగ్ సంజాయిషీ నోటీస్‌కు ఇచ్చిన సమాధానంపై ఏట్టి నిర్ణయం గైకొనకుండానే సమావేశాన్ని వాయిదా వేసినది.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నట్లు ఆరోపిస్తూ శ్రీ దినేశ్‌సింగ్‌ను గత సెప్టెంబర్‌లో సస్పెండ్‌చేసి సంజాయిషీ నోటీసు జారీచేసిన విషయం వాతకులకు విదితమే.

## రద్దు చేసిన నోట్లు బయటపడటంపై రిజర్వుబ్యాంకు దర్యాప్తు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

రద్దు చేయబడిన కరెన్సీ నోట్ల కట్టలు ఈనెల ప్రారంభంలో బయటపడటంపై రిజర్వు బ్యాంకు డిపార్ట్‌మెంటల్ దర్యాప్తును ప్రారంభించినది.

రద్దు చేయబడిన నోట్లను 1972 డిసెంబర్ మొదటి వారంలో తగులబెటవలసిన పనికి బాధ్యత వహించిన ఒక స్టాఫ్ ఆఫీసర్‌ను ఒక సూపరింటెండెంట్‌ను ఈ సంఘటనకు సంబంధించి సమాధానం ఇవ్వవలసినదిగా బ్యాంకు యాజమాన్యం కోరినది.

ఈనెల 8వ తేదీన బ్యాంకు కౌంటర్ వద్దకు పంచ్ చేయబడిన 94 ఒక రూపాయి నోట్లుగల కట్టను ఇద్దరు వ్యక్తులు తీసుకొని మార్చుకొన ప్రయత్నించగా వారిని పోలీసులు అరెస్టుచేసి నోట్లను చోరీ చేసినట్లు కేసు పెట్టారు.

రద్దు చేసిన నోట్లను తగులపెట్టే పని పకడ్బందీగా జరుగుతుందని ఐతేఈనోట్లు ఆ కార్యక్రమాన్ని నిర్వహించే అధికారుల పర్యవేక్షణా లోపంవల్ల బయటపడి ఉండవచ్చని రిజర్వు బ్యాంకు ప్రతినిధి పేర్కొన్నారు.

## చలిగాడ్పులవల్ల యు. పి. లో మొత్తం 53 మంది మృతి

లక్నో, డిసెంబర్ 25 (పి టి ఐ)

మొరాదాబాదు జిల్లాలో మరి ఆరుగురు మరణించడంతో ఉత్తర ప్రదేశ్ చలిగాడ్పులలో మృతుల సంఖ్య 53కు పెరిగింది.

చలినుండి రక్షణకుగాను బొగ్గు మొదలైన సామగ్రిని ప్రజలకు జిల్లాఅధికారులు సరఫరా చేసారు. వృద్ధులకు 80 ఉన్ని దుప్పటు పంపిణీ చేశారు.

రక్తం గడ్డ కట్టుకుపోయేటంతటి చలికి తాళలేక పశువులన్నో చెట్ల క్రింద చచ్చిపడి ఉన్నాయి. అదేవిధంగా ఎన్నో జంతువులు చిచ్చిపోయాయి.

పంజాబ్ రాజధాని చండీగర్‌లో కూడా ఉష్ణోగ్రత నిన్న మామూలు స్థాయికంటే 12 డిగ్రీలు తక్కువగా ఉన్నది.

## పరపతి సౌకర్యాల ఆంక్షలనుండి లఘు పరిశ్రమలు మినహాయింపు

బొంబాయి, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

పరపతి సౌకర్యాలపై గతనెల 30న విధించిన కఠినమైన ఆంక్షల నుండి చిన్నతరహా పరిశ్రమలను రిజర్వు బ్యాంక్ మినహాయించింది.

ఇంతకుముందు ఈ మినహాయింపును చిన్నతరహా రైతులు తీసుకొనే రుణాలకు, ఒక బ్యాంకునుండి 2 లక్షలకు మించి ఎక్కువ రుణం తీసుకొనే చిన్నతరహా పారిశ్రామిక యూనిట్లకు మాత్రమే వర్తింపజేసారు.

## రాష్ట్రాలకు అధికారాల పేర వేర్పాటు వాదన

ప్రభుత్వం సహించదని ప్రధాని హెచ్చరిక

రెంగాలి (తాచెర్) డిసెంబర్ 25 (పి.టి.ఐ.)

రాష్ట్రాలకు ఇతోధికాధికారాలు ఆశించి పరోక్షంగా వేర్పాటువాద ఉద్యమాలను నిర్వహించే యత్నాలను కేంద్రం తీవ్రమైన విషయంగా పరిగణిస్తుందని ప్రధాని ఇందిరా గాంధీ హెచ్చరించారు.

58 కోట్ల రూపాయల వ్యయపరిమితితో కూడిన రెంగాలే డామ్‌కు శంకుస్థాపనచేస్తూ మొన్న ఇక్కడ ఆమె పెనిధంగా అన్నారు.

విదేశాలతో నేడుగా ఒప్పందాలుకుదుర్చుకొనేందుకు రాష్ట్రాలకు అనుమతించాలనే కొందరి వాదనను ప్రస్తావిస్తూ ఆమె పైవిధంగా అన్నారు.

ఈ డామ్ నిర్మాణంవల్ల నిర్వాసితులయే వారికి పునరావాస సౌకర్యం కల్పిస్తారని ఆమె హామీ ఇచ్చారు.

## కలకత్తాలో ప్రయివేటు బస్సు యజమానులసమ్మె

హెచ్చు చార్జీలు ప్రయాణీకులు చెల్లించనందున నిరసన

కలకత్తా, డిసెంబర్ 25 (పి. టి ఐ)

రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మేర హెచ్చు చార్జీలను చెల్లించడానికి ప్రయాణీకులు నిరాకరించారనే కారణంపై కలకత్తాలోనూ, హౌరా, 24 పరగణాల జిల్లాలోనూ ప్రయివేటు బస్సుల యజమానులు నిన్నటి నుండి నిరవధికంగా బస్సుసర్వీసులను నిలిపివేసారు.

కొత్త చార్జీల వసూలుకు యత్నించిన బస్సు కండక్టర్లపై ప్రయాణీకులు దౌర్జన్యానికి కూడా తలపడ్డట్టు ఆ యజమానుల సంస్థ అయిన బెంగాల్ బస్సు సిండికేట్ ప్రతినిధి ఆరోపించారు.

నూటికి నూరు శాతం సమ్మె జయప్రదమైనదని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

పూర్తియౌవనం పొందింది



అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును నపుంసకత్వం తక్కువ వెంటనే ప్రత్యేకించిన డాక్టర్: రాజాను సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి అర్జంటు కేసు విషయంలో 12 గంటల సమయం చాలును వేళలు: ఉ 9.00 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ

స్టేషన్‌రోడ్ కాచీగూడ పబ్లిక్‌టాకీస్‌వద్ద హైదరాబాద్-27 ఫోన్: 52519.

(Khan & Sons)

## నెల్లూరు జిల్లాలో ప్రేలుడు ప్రమాదం: ముగ్గురి దుర్మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 25

నెల్లూరు జిల్లా బోగోలు గ్రామంలో గత శనివారం జరిగిన ప్రేలుడు ప్రమాదంలో ఒక కుటుంబంలోని ముగ్గురు సభ్యులు చనిపోయారు.

మర్మరణం పాలయిన వారు కృష్ణమూర్తి ఆయన భార్య రమణమ్మ కుమారుడు బసవయ్య, కృష్ణమూర్తి రెండవ కుమారుడు కోటయ్యకు ఈ ప్రమాదంలో తీవ్రమైన గాయాలు తగులగా ఆస్పత్రిలో చేర్చారు.

## విజయవాడలో మృతవీరుల సంస్మరణ దినం

విజయవాడ, డిసెంబర్ 25 (పి.టి.ఐ.)

జైఆంధ్రవేదిక్ ఆధ్వర్యంలో నిన్నటి రోజును ఇక్కడ జైఆంధ్ర మృతవీరుల స్మారకదినంగా జరుపుకొన్నారు.

ఈ సందర్భంగాజరిగిన సభలో వేదిక్ అధ్యక్షవర్గ సభ్యుడు శ్రీజి గౌతులచ్చన్న ప్రభృతులు ప్రసంగించారు.

సభలో మృతవీరుల ఆత్మశాంతికి ఒక నిమిషం మౌనం పాటించారు.

గత ఏడాది ఇదేరోజున ప్రత్యేకఆంధ్ర ఉద్యమం తీవ్రరూపం దరించి పోలీసు కాల్పుల్లో పలువురు స్వాతంత్ర్యసమరజీవులమరణించడానికి కారణమయింది.

## 30 న హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం మహాసభ

హైదరాబాద్, డిసెంబర్ 25

హైదరాబాద్ అభ్యుదయ రచయితల సంఘం ద్వితీయమహాసభలు ఈనెల 30 వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో జరుగుతాయి.

ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రతినిధుల సభ జరుగుతుంది.

సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభ జరుగుతుంది.

శ్రీయుతులు గంగిసేని వెంకటేశ్వరరావు గజ్జెం మల్లారెడ్డి, నవీన్ ఉపన్యసిస్తారు.

యువకవుల కవితా పఠనం హైదరాబాద్ ప్రజా నాట్య మండలి అధ్వర్యాన సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఉంటాయి.

## నాగపూర్‌లో బస్సుల సిబ్బంది సమ్మె

నాగపూర్, డిసెంబర్ 25 (పిటిఐ)

రేవన్ ఎక్కువ చేయాలని రైల్వే, తదితర ఉద్యోగులు ప్రకటిస్తున్న కోర్కెకు మద్దతుగా రవాణా సిబ్బంది కూడా నేడు సమ్మె జరపడంతో నాగపూర్‌లోని 400 బస్సులు కూడా నిలిచిపోయినవి.

కొన్ని బస్సులు నిన్ననే ఆగిపోయినవి. నేడు అన్ని రూట్లలో బస్సులు ఆగిపోయినవి. రైల్వే సిబ్బంది సమ్మె నేడు ఆరవ రోజు కూడా సాగుతున్నది. నాగపూర్‌కు రైళ్ళు రాకపోకలు ఆగిపోయినవి.

## చమురు ధర హెచ్చింపు నుండి వర్ధమానదేశాలకు రాయితీకై అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

వర్ధమానదేశాలకు చమురు ధర హెచ్చింపులో రాయితీ ఇవ్వాలని ఆరీన దేశాలు అరబ్ రాజ్యాలను కోరాయి. భారత దేశం అరబ్ రాజ్యాలకు సన్నిహిత మిత్రదేశం కాబట్టి ఈవిషయంలో వారికి నచ్చజెప్పాలని ఆరీనదేశాలు ఇండియాను అభ్యర్థించాయి.

భారతదేశానికి చమురు సరఫరా విషయాన్ని సానుభూతితో పరిశీలించాలని ఇరాన్‌రాజు చేసిన సూచనపై చమురు ఉత్పత్తి చేసున్న దేశాలు ఇంకా నిర్ణయం ఏమీ గైకొనలేదు.

అరబ్ దేశాలు అమెరికా తదితర సంపన్నదేశాలకు వ్యతిరేకంగా ఆర్థిక రంగంలో సాగిస్తున్న పోరాటంలో వర్ధమాన దేశాలు నలిగిపోతున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

సాధ్యమైన దరకు చమురు సరఫరా విషయం గురించి చర్చలు జరిపేందుకు చమురు ఉత్పత్తి చేసున్న దేశాల సంఘం ప్రధాన కార్యదర్శి త్వరలో ఢిల్లీ సందర్శిస్తారని భావిస్తున్నారు.

## బెల్గామ్‌లో మహారాష్ట్రులపై అత్యాచారం

మధుదండావతే సవాలు

బెల్గామ్, డిసెంబర్ 25 (పి టి ఐ)

బెల్గామ్‌లో మరాఠీ మాట్లాడే ప్రజల పట్ల పోలీసులు అతిగా వర్తించారన్న తన ఆరోపణ నిజంకాదని గనుక రుజువైనట్లయితే పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇస్తానని సోషలిస్టు సభ్యుడు శ్రీ మధుదండావతే సవాలు చేశారు.

పోలీసులు మహారాష్ట్రుల ఇళ్ళలోకి ప్రవేశించి స్త్రీలతోసహా అందరినీ లాఠీలతో నిర్దాక్షిణ్యంగా కొట్టారని, ఈ విషయంపై ప్రధానికి వేదిక సమర్పించబోతున్నానని, కర్ణాటక ముఖ్యమంత్రిగాని, కేంద్ర హోంమంత్రిగాని దీనిని అబద్ధమని రుజువు పరచవచ్చునని అన్నారు.

## చమురుకొరతదృష్ట్యా భారత, ఇరాన్ ఉమ్మడి కమిషన్ సమావేశానికి ప్రాధాన్యత

న్యూఢిల్లీ, డిసెంబర్ 25

ప్రస్తుత చమురు సంక్షోభం దృష్ట్యా వచ్చేనెల ఇక్కడ జరిగే భారత-ఇరానియన్ ఉమ్మడి కమిషన్ సమావేశానికి పరిశీలకులు బాగా ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఈ కమిషన్ గతఫిబ్రవరి 1970లో సమావేశమైనది. విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఇటీవల టెహరాన్ సందర్శించినపుడు ఈ కమిషన్ కార్యక్రమాలు చురుకుగా జరిగేలా చూడాలని నిర్ణయం గైకొన్నారు.

వివిధ రంగాలలో సహకారం కోసం ఈ కమిషన్ 5 బృందాలను నెలకొల్పింది.

సాంకేతిక సహకారం విషయం చర్చించే బృందం ప్రస్తుతం టెహరాన్‌లో సమావేశమవుతున్నది.

మరో బృందం ఢిల్లీలో చర్చలు జరుపుతున్నది.

పెట్రో కెమికల్స్‌కు సంబంధించిన బృందం సమావేశం జనవరిలో టెహరాన్‌లో జరుగుతుంది.

ఢిల్లీలో జరిగే ఉమ్మడి కమిషన్ సమావేశానికి ముందు ఈబృందాలు తమ పనిని పూర్తి చేస్తాయి.

అబ్దుల్‌రహమాన్ అన్నాడు.

మూడు మాసాల తరువాత ఈ దేశాలు చమురు ధరను తేలిగా సమీక్షించవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

## మంత్రులను సాంగ్లీకి రానివ్వరాదని నిర్ణయం

సాంగ్లీ, డిసెంబర్ 25 (పిటిఐ)

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని సత్వరం పరిష్కరించాలని కోరుతూ సాగిస్తున్న ఆందోళనలో భాగంగా మంత్రులను సాంగ్లీలో అడుగుపెట్టనివ్వరాదని 'కార్యాచరణ సమితి' నిర్ణయించినది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ వసంతరావు పాటిల్, విద్యామంత్రి శ్రీ ఎ. ఎన్. నామ్‌జోషి డిసెంబర్ 29వ తేదీనాడు సాంగ్లీకి రావలసిన కార్యక్రమంఉన్నది.

## మహారాష్ట్ర కమతాల బిల్లును కేంద్రం త్రిప్పిపంపే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

భూకమతాల గరిష్ఠపరిమితిని తగించే మహారాష్ట్ర వ్యవసాయ భూములబిల్లును రాష్ట్రపతి పరిశీలించి తమ అభిప్రాయం తెలుపడానికి మరికొంతకాలం పట్టవచ్చునని కేంద్ర హోంమంత్రిత్వశాఖ మహారాష్ట్రప్రభుత్వానికి తెలియచేసినది.

రాష్ట్రపతి తమ అభిప్రాయాన్ని తెలుపకుండా ఆపివుంచిన ఈ బిల్లు ఇంకా కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. భూకమతాల గరిష్ఠపరిమితిపై రూపొందించిన జాతీయ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా దానిని మార్చడానికి కేంద్రం మహారాష్ట్రతో సంప్రతించుతూ ఉన్నది.

వ్యవసాయ ముడి సరుకుల సరఫరాను కమతబద్ధంచేసే ఆర్డినెన్స్ స్థానే ప్రవేశపెట్టిన వ్యవసాయభూముల సరఫరాబిల్లుకు రాష్ట్రపతి తమ ఆమోదాన్ని తెలిపారు. మహారాష్ట్రలోని మద్యనిషేధం ఎత్తివేత శాఖల డైరెక్టర్ పదవిని కమిషనర్‌గా మార్చే బిలుకు కూడా రాష్ట్రపతి తమ ఆమోదాన్ని తెలియచేశారు.

మహారాష్ట్రలో మద్యనిషేధాన్ని సడలించి దేశీసారాయి పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత మద్యనిషేధం ఎత్తివేత శాఖల బాధ్యతలు పెరిగాయి.

## భద్రాచలంలో ముక్కోటి ఉత్సవానికి ఏర్పాట్లు

విజయవాడ, డిసెంబర్ 25

జనవరి మొదటివారంలో వచ్చే ముక్కోటి ఉత్సవానికి భద్రాచలానికి లక్ష మంది యాత్రికులు రావచ్చునని అంచనావేసి తగు ఏర్పాటు చేసున్నట్లు ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్. పార్థసారథి చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుండి భద్రాచలానికి బస్సులను ఏర్పాటుచేశారు.

## భువనగిరిలో దివ్యజీవన సభలు

హైదరాబాద్, డిసెంబర్ 25

ఆంధ్రప్రదేశ్ దివ్యజీవన సంఘం 17వ మహాసభలు జనవరి 5 నుండి 7 వరకు నల్లగొండ జిల్లాలోని భువనగిరిలో జరుగుతాయి.

భువనగిరిలోని గంజ్‌లోగంజరసింగ్‌జీ మిల్సు కాంపౌండులో జరిగే ఈ సభల సందర్భంగా భువనగిరిలోని మూడవ వార్షికోత్సవం జరుగుతుంది.

జనవరి 6వ తేదీన ప్రపంచ మతాల మహాసభ జరుగుతుంది. హృషికేశ్‌లోని దివ్య జీవన సంఘ అధ్యక్షులు స్వామి చిదానంద మహారాజ్ పర్యవేక్షణలో ఈ సభలు జరుగుతాయి. జనవరి 1 నుండి మూడవ తేదీ వరకు ఉదయం సాయంత్రం సంకీర్తనలు ప్రవచనాలు జరుగుతాయి. జనవరి 4న అఖండ హరినామ సంకీర్తన జరుగుతుంది. మహాసభ సందర్భంగా యాగాసనాలు. సూర్యనమస్కారాలు,సుప్రభాతాలు, గీతాపారాయణ పోటీలు జరుగుతాయి.

ఈ సభలలో స్వామి శేషవతీర్థ, స్వామి దేవానంద, స్వామి అశేషానంద, స్వామి దయానంద, స్వామి చైతన్యానంద, సర్వేశ్వరానంద, శిష్ట్లా సుబ్బారావుగారలు పాల్గొంటున్నారు.

## గుంటూరులో దొంగ నోట్ల కేసుతో సంబంధం ఉన్న నలుగురి అరెస్టు

విజయవాడ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

ఇందురూపాయల దొంగనోట్ల తయారీ కేసుతో సంబంధంఉన్నదన్న ఆరోపణపై గుంటూరు జిల్లాలో పోలీసులు నలుగురు వ్యక్తులను అరెసుచేసినట్టు అధికార సమాచారంవల్ల తెలుసున్నది.

ఈ నలుగురిలో ఇద్దరయిన టి.సరోజినీదేవిని, ఆమె కుమారుడగు రవిని గుంటూరులో అరెస్టుచేశారు. సరోజినీదేవి గుంటూరులోని ఒక టెక్నికల్ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నట్లు గుంటూరు పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎమ్. వి. రామన్ తెలియజేశారు.

గూడవల్లి గ్రామానికి చెందిన మిగిలిన ఇద్దరినిపోన్నూరు గ్రామంలోఅరెస్టుచేశారు.

ఈ సందర్భంలో పోలీసులు నిందితుల దగ్గరఉన్న దొంగనోట్లను, వాటిని తయారుచేసే పరికరాలను స్వాధీనపరచుకొన్నారు.

## నగరంలో కర్నాటక యూనివర్సిటి టీచర్ యోగాసన ప్రదర్శనలు

హైదరాబాద్, డిసెంబర్ 25

ధార్వార్‌లోనికర్నాటక విశ్వవిద్యాలయ యోగాసన విభాగానికి చెందిన శ్రీ లక్ష్మణ కుమార్ సన్నెప్పగవార్ నిన్న ఇక్కడి పతంజలి యోగాసన పరిశోధనా సంస్థలో యోగాసన ప్రదర్శనలనుఇచ్చారు.

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాదు కార్యాలయము
సికిందరాబాద్ డివిజన్

టెండరు ప్రకటన నెం: 12

దిగువ తెల్పిన పనులకు నష్టర్ల నుండి సీలు చేయబడిన టెండరు 1.1.1974వ తేది మధ్యాహ్నం 3.00 గంటల వరకు కోరబడుచున్నవి. మరియు వీలయినచో అవి అదే రోజున మధ్యాహ్నం 3.15 గం.లకు తెరువబడును. ధరావతు పైకం డిపాజిట్‌ను 31.12.1978వ తేది మధ్యాహ్నం 12.30 గంటల వరకు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.

టెండరు డాక్యుమెంట్లకు ఖరీదుకుగాను రొక్కం రసీదులతో బాటుగా దరఖాస్తులు 27-12-1978వ తేది మధ్యాహ్నం 12.30 గంటలలోగా అంగీకరింపబడును టెండరు షెడ్యూళ్ళను దిగువ సంతకం చేసిన వారి కార్యాలయము నుండి 28.12.1978 వ తేది మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల వరకు పొందవచ్చును.

| వరుస నెం. | పని పేరు | అంచనా ఖరీదు | ధరావతు పైకం | టెండరు డాక్యుమెంట్ల ఖరీదు |
|---|---|---|---|---|
| 1. | సికింద్రాబాదు డివిజన్ ఎం.సి. హైస్. స్కూల్సు ఫ్యూర్ పిగ్ బెడ్ సరఫరాకు, డెలివరీకి | 66 600/- | 1,670/- | 5.15 |

(కె. వసంతరావు)
అడిషనల్ సిటి ఇంజనీరు
ఎం. సి. హెచ్. సికింద్రాబాదు డివిజన్

## సినిమా డైరీ

| | |
|---|---|
| బసంత్ | — గీత |
| చిత్రాలి | — గీత |
| తీగల్ | — గీత |
| సంగం | — అభిమానవంతులు |
| మినర్వా | — అభిమానవంతులు |
| శాంతి | — గంగ మంగ |
| రాజేశ్వర్ | — గంగ మంగ |
| దీపక్ | — ఎర్రకోట వీరుడు |
| అంజలి | — ఎర్రకోట వీరుడు |
| కమల్ | — ఎర్రకోట వీరుడు |
| ప్రభాత్ | — కిలాడీ దొంగలు |
| కల్పన | — కిలాడీ దొంగలు |
| సుదర్శన్ | — మాయదారి మల్లిగాడు |
| సాగర్ | — అందాల రాముడు |
| బాలాజీ | — వాడేవీడు |
| అలంకార్ | — ఇల్లు-ఇలాలు |
| వెంకటేశ్ | — డాకర్ బాబు |
| దిల్వాడ్ | — బాబీ |
| అనంత | — బాబీ |
| రామకృష్ణ70 | — జీప్‌కి ఉన్‌పార్ |
| రామకృష్ణ85 | — దుష్మన్ |
| అశోక్ | — మధుమతి |
| లత | — సత్యా, ఝుటా |
| నవరంగ్ | — హీరా |
| ప్యారడైజ్ | — హీరా |
| షామ్ | — హీరా |
| సుధా | — హీరా |
| స్కైలైన్ | — హీరా |
| సంగీత్ | — ధర్మా |
| రాయల్ | — ధర్మా |
| మీరా | — ధర్మా |
| కృష్ణా | — ధర్మా |
| ప్యాలెస్ | — అంజలి |
| నటరాజ్ | — జవార్‌భాటా |
| విశ్రాంతి | — జవార్‌భాటా |
| ప్రమోద్ | — బ్లాక్ మెయిల్ |
| మనోహర్ | — బ్లాక్ మెయిల్ |
| రాజా | — విక్టోరియా 203 |
| దేవి | — గెయిషాబాయ్ |
| ప్లాజా | — గోలియత్ అగెయిన్స్ట్ టి యిటి |
| లిబర్టీ | — ఎ పొయిజనర్ గన్ |
| గ్రీమిల్యాండ్ | — హాట్ డైమండ్స్ |

## కోయంబత్తూరు నుండి సోషలిస్టుపార్టీ పోటి

కోయంబత్తూరు, డిసెంబర్ 25 (పి టి.ఐ)

కోయంబత్తూరు నియోజకవర్గం నుండి లోక్‌సభకు జరగనున్న ఉపఎన్నికలో పోటీచేయాలని తమిళనాడు సోషలిస్టుపార్టీ కార్యవర్గం మొన్న రాత్రి ఇక్కడ ఏకగ్రీవంగా నిర్ణయించింది

ఇతర ప్రతిపక్షపార్టీల మద్దతుకు యత్నించేఅభిప్రాయాన్ని పార్లమెంటరీబోర్డుకు అప్పగించారు.

## పేద దేశాలపై అధిక భారం

ఇరాన్ రాజు వ్యాఖ్య

టెహరాన్, డిసెంబర్ 25 (రాయిటర్)

ప్పాయన్ సింధుశాఖ తీరదేశాలు ప్రకటించిన చమురు ధర హెచ్చింపు, ప్రభావం బడుగుదేశాలపై చాలా దుర్భరంగా ఉంటుందని ఇరాన్ రాజు మహమ్మద్ రెజా నిన్న అన్నారు.

భారతదేశం విషయాన్ని ప్రస్తావించి స్వీడన్- హాలెండ్‌ల స్థాయిలో చమురు వినియోగించాలంటే భారత దేశానికి 2,400 మిలియన్ టన్నుల చమురు అవసరమవుతుందని అయితే భారతదేశం ఇంతఖర్చును భరించలేదని ఆయన అన్నారు.

భారతదేశం బొగ్గు, ఇనుప ఖనిజం నిల్వలు కలిగి ఉన్నది గాబట్టి దానికి సహాయపడవచ్చునని ఆయన చెప్పారు.

ఇరాన్ భారతదేశంనుండి ఇనుము, ఉక్కు సరఫరా చేసుకోవచ్చునని ఆయన అన్నారు.

కువైట్: పర్షియన్ సింధుశాఖ తీరదేశాలు కొత్తగా నిర్ణయించిన చమురు ధరలు 1974వ సంవత్సరంలో మొదటి మూడునెలలు మాత్రమే అమలులో ఉంటాయని కువైట్ చమురు సరఫరాల మంత్రి

## అమృత్‌సర్‌లో28నుండి ఆర్యసమాజ శతాబ్ది ఉత్సవాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

ఈనెల 28నుండి 30వరకు అమృత్‌సర్‌లో ఆర్యసమాజ్ శతాబ్ది ఉత్సవాలు జరుగుతాయి.

మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలను పంజాబ్ ముఖ్యమంత్రి జ్ఞానిజైల్ సింగ్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా జరిగే జాతీయ ఐక్యతా సమావేశాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. పార్మార్, విద్యా సభను హర్యాన ముఖ్యమంత్రి బన్సీలాల్ ప్రారంభిస్తారు. మహిళా సభను సర్దీయ లాల్‌బహదూర్ శాస్త్రి సతీమణి లలితా శాస్త్రి ప్రారంభిస్తారు.

ఈ శతాబ్ది సభలలో కేంద్ర మంత్రులు డాక్టర్ కరణ్‌సింగ్, ఐ.కె. గుజ్రాల్, ప్రొఫెసర్ షేర్‌సింగ్ పాల్గొంటారు. దయానంద ధర్మనిధిని ఏర్పాటు చేసున్నది. 25 లక్షం రూపాయలతో ఏర్పరచే ఈ నిధివ్వారా అస్పాం, నాగాలాండ్, మిజోరాం వెనుకబడిన ప్రాంతాలలో విద్యా సాంఘిక అభ్యున్నతి కార్యక్రమాలను నిర్వహించుతారు.




ఉషా ఎలక్ట్రిక్ పంప్ సెట్

- ఐ.ఎస్.ఐ. అమోదించిన మోటరు
- అమ్మకాల తర్వాత సర్వీసు అత్యుత్తమము.

సత్యేకాంశాలు:

- 5 గంటకు 1,00,000 లీటర్ల (22,000 గాలన్లు) నీరు తోడుతుంది.
- ఎక్కువ గమనించే అవసరం లేకనే మోటారు ఎన్నో గంటలు పని చేస్తుంది.
- 380-440 ఓల్టుల రేంజిలో 'ఒడుదుడుకులు' లేకుండా, వేడెక్కిపోకుండా మోటారు పనిచేయగలదు.
- 'ఇ' క్లాస్ ఇన్‌సులేషన్.
- రెండు సమూనాల్లో లభిస్తుంది: 3 ఇంకా 5 హార్స్‌పవర్
- ఒక సంవత్సరం గ్యారంటీ

'ఉషా' ఎలెక్ట్రిక్ పంప్ పెట్ల తయారీదార్లు 'ఉషా' మేలిరకం డీపెల్ పంప్ సెట్లు కూడా తయారు చేస్తారు.

SHRIRAM

US-50173TL

ఉషా ఎలెక్ట్రిక్ పంప్ సెట్ పెట్టుకోండి- బంగారు పంటలు పండించుకోండి

ఎలైడ్ సేల్స్ కార్పొరేషన్
199/184. మోడిమన్షన్, 2వ అ.తస్తు, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్-500003

## టెండరు ప్రకటన

విషయం:- సి.సి.హెచ్. సికింద్రాబాద్ డివిజన్‌లోని హోరాలు, అల్లీపురు మరియు పుస్తకాలు ప్రింటింగ్ మరియు సరఫరా టెండరు పిలుపు-సంబంధించినవి.

కొన్ని ఫారాలు, టికెటు మరియు పుస్తకాలు ప్రింటింగ్ చేయుటకు మరియు సరఫరా చేయుటకు, నియమాలు షేపుతో పాటుగా పిందున్నవంటి సీలు వేయబడిన టెండరు కోరబడుచున్నది. టెండరు దిగువ సంతకం చేసినవారికి 4.1.1974వ తేది సాయం తం 4.00 గంటలలోగా చేరాలి. అవి అదే రోజున 4-05 గంటలకు హాజరయ్యే టెండరర్ల సమక్షంలో తెరవబడును.

ప్రింటింగ్ జరుపుటకు కావలసిన వివరాలు, కావలసిన మామూలు క్వాలిటీలు మరియు సరఫరాకు సంబంధించిన నిబంధనలను అసిస్టెంట్ కమిషనర్ (సెనిటరీ సెర్వీస్), ఎం.సి.హెచ్. సికింద్రాబాద్ డివిజన్, నుండి రు 2/-పై కార్యాలయపు మున్సిపల్ రెవెన్యూలో ఇచ్చింది 4.1.1974వ తేది మధ్యాహ్నం 1.00 గంట వరకు పనిచేయు ఎలాంటి రోజైనా పొందవచ్చును.

ఎట్టి కారణం చూపకుండా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించే హక్కు దిగువ సంతకం చేసినవారికి గలదు

(శంకరరావు దేశాయ్)
డిప్యూటీ కమీషనర్
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్
హైదరాబాదు
సికింద్రాబాద్ డివిజన్

## ప్రకటన

సోజిల్ సైస్కూలులో 1978 డిసెంబరు 20వ తేదీ నుండి ప్రారంభమవ్వాల్సిన పరీక్షలు ప్రస్తుతం 1974 జనవరిలో నిర్వహించబడునని ఓ.టెక్ I/V (సర్వేయింగ్) ఎగ్జామినీలకు ఇంటి మూలంగా తెలియపర్చడమైనది. సెలవులు పొందక మధ్యే కచ్చితమగు తేదీ తరువాత పత్రికలందు పబ్లిషు-సంబంధించబడును.

ఇంఛార్జ్ అడిషనల్ కంట్రోలర్
ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఉస్మానియా
యూనివర్సిటీ, హైదరాబాదు.

## అమ్మకమునకు భూమి

మెడిచల్ తాలూకా రైల్వే స్టేషను సమీపంలో షమారు 24 ఎకరాల పట్టా మరియు రెవెన్యూ ఒక బావిలో అమ్మబడును.

వ్యవసాయమునకు, దాన్ హోటలకు, పౌల్ట్రీ మరియు రైతిఫారము వగైరాలకు తగినది. పేదవల్ నుంచి పుణాలిపట్టిలో నున్నది.

సంప్రదించండి:
సయ్యద్ బద్రుద్దీన్ లాయిక్
కేరాఫ్ బాలాపూర్-కె. సాహెబ్
ఇంటి నెం: 17-3-809/1
మసీదు మహమూదియా నాగాచ్ పక్కన
యాకుత్‌పురా పెద్దపల
హైదరాబాదు-23

(Khan & Sons)

## గద్వాల్ మున్సిపాల్టీ కార్యాలయము

నెం. డి/1892/78 **ప్రకటన** తేది: 12-12-1978

దిగువ తెల్పిన ఏ ఒక లేదా అంతకుపైగా పయోజనాలకు గద్వాలు మున్సిపల్ పరిహద్దులోగాని లేదా అట్టి పరిహద్దులకు మూడు కిలోమీటర్ల దూరంలో వున్నట్టి ప్రదేశాన్ని గాని, పేర్కొన్నట్టి నిబంధనల ననుసరించి మున్సిపల్ హెల్త్ ఆఫీసరు నుండి లైసెన్సు పొందకుండా ఉపయోగించరాదని గద్వాల్ మున్సిపల్ సూపర్వైజర్లలో వున్న నివాసులకు తెలియజేస్తున్నాము. 1965 సంవత్సరపు ఆంధ్ర ప్రదేశ్ మున్సిపాల్టీల చట్టం సెక్షన్ 263 సబ్‌సెక్షన్ (1) ప్రకారం తెల్పబడియున్నది. ఈ ప్రకటన 7-12-1978 తేదిగల గద్వాల్ మున్సిపల్ కౌన్సిలువారి నెం. 74 తీర్మానము ననుసరించి 1.4.1974వ తేది నుండి అమలులోకి వస్తుంది.

లైసెన్సు లేకుండా ఏ అవసరానికైనా ఎట్టి ప్రదేశాలను ఉపయోగించకూడదు

| హోటళ్ళు | | లైసెన్సు మంజూరు చేయుటకు ఫీజు |
|---|---|---|
| 1. (ఎ) పండ్లరసాలు, ఐస్ క్రీము, టిఫిన్, టీ మరియు కాఫీ | | రు. 82-50/- |
| (బి) భోజనము మరియు కాఫీ | | 66-00/- |
| (సి) భోజనము మాత్రమే | | 55-00/- |
| (డి) కారా మరియు టీ కాఫీ | | 27-50/- |
| (ఇ) బిస్కట్లతో టీ మరియు కాఫీ | | 16-50/- |
| 2. కమీషన్ వ్యాపారులు | | 44-00/- |
| 3 కిరాణా వ్యాపారులు; | ఎ తరగతి | 27-50/- |
| | బి తరగతి | 16-50/- |
| | సి తరగతి | 8-80/- |
| 4 పళ్ళరసాలు: | ఎ తరగతి | 22-00/- |
| | బి తరగతి | 11-00/- |
| | సి తరగతి | 5-50/- |
| 5 సోడా షాపులు: | ఎ తరగతి | 22-00/- |
| | బి తరగతి | 11-00/- |
| 6 పుట్నాల బజి | | 22-00/- |
| 7. బోనుల బజి | | 22-00/- |
| 8 కూరగాయల మార్కెట్ | | 192-50/- |
| 9. నూనె గానుగ (ఎడ్లు) | | 22-00/- |
| -డిట్టో- (రోటరీ) | | 33-00/- |
| 10. ఫ్యాక్టరీలు 10 హెచ్ పి | | 33-00/- |
| 15 హెచ్ పి | | 44-00/- |
| 25 హెచ్.పి | | 55-00/- |
| 25 హెచ్ పి పైగా | | 132-09/- |
| 11. సీహార్స్ పవర్ రంపపు మిల్లులు | | 82-50/- |
| 12. పిండి ఫ్యాక్టరీ | | 77-00/- |
| 13 చర్మము లేదా తోళ్ళు ఎ తరగతి | | 44 00/- |
| బి తరగతి | | 33-00/- |
| 14. ఊలు | | 82-50/- |
| 15. స్టేషనరీ: ఎ తరగతి | | 44-00/- |
| బి తరగతి | | 22-00/- |
| 16. కలప షాపు | | 27-50/- |
| 17. పాత చీరకు | | 13-20/- |
| 18 గడ్డల దుకాణం ఎ తరగతి | | 27-50/- |
| బి తరగతి | | 16-50/- |
| 19. మాంసం దుకాణాలు | | 11-00/- |
| 20. బెదురు | | 6-60/- |
| 21. మిస్కృష్ట బట్టీలు | | 16-50/- |
| 22. లాడ్జి షాపు ఎ తరగతి | | 165-00/- |
| బి తరగతి | | 77-00/- |
| సి తరగతి | | 55-00/- |
| 23. బాటిల్ షాపులు | | 82-50/- |
| 24 పాన్ షాపు (దుకాణం) | | 55-00/- |
| 25. హెచ్ఎండబ్ల్యు షాపు ఎ తరగతి | | 13-20/- |
| బి తరగతి | | 6-60/- |
| 26. లాండ్రీలు | | 13-20/- |
| 27. ప్రింటింగ్ ప్రెస్సు | | 16-50/- |
| 28. మిస్కూర్ మరియు ఎరువులు | | 27-50/- |
| 29. రోలర్ ఫ్లోర్ మిల్లు | | 16-50/- |
| 30. పొగాకు బూడిదగుడ్డ | | 110-00/- |
| 31. గాజుల షాపులు | | 6-60/- |

పై లైసెన్సు సక్రమంగా ఫీజు చెల్లించి షాపుల కనబడునట్లుగా ఉండాలి లైసెన్సు ఫీజు ప్రతి సంవత్సరము 31 తేదీ లోగా చెల్లించని పక్షంలో అలాంటి వారిపై పెనాల్టీ విధింపబడును.

ప్రతి సంవత్సరము జూన్ 1వ తేదీ నుండి జూలై నెల ఆఖరు వరకు 25% పెనాల్టీ

ప్రతి సంవత్సరము ఆగస్టు 1వ తేదీ నుండి మార్చి ఆఖరు వరకు 50% పెనాల్టీ

(సయ్యద్ మఖ్దూమ్ అలీ)
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు,
గద్వాల్ మున్సిపాల్టీ.

ప్రదేశము: గద్వాల్
తేదీ: 12-12-1978.

# పరపతి సౌకర్యాలపై నిర్బంధాల వల్ల పాడి పరిశ్రమకు చిక్కులు

హైదరాబాద్, డిసెంబర్ 25 (ఎ.ఎన్.ఎస్)

రుణాల మంజూరుపై రిజర్వుబాంక్ విధించిన నిర్బంధాలవల్ల, పాడికేంద్రాలు పెట్టుకోదలచినవారు, కోళ్ళ పెంపకం కేంద్రాలు, పశుశాలలు నెలకొల్ప దలచుకొనేవారు రుణాలవిషయంలో అనేక చిక్కుల్ని ఎదుర్కోవలసి వస్తున్నది.

గతంలో పది రోజులలోనూ దాదాపు అన్ని జాతీయబ్యాంకులూ రుణాల దరఖాస్తులన్నింటిని నిలిపివేసాయని ఒక సర్వేవల్ల తెలుస్తున్నది. దాదాపు 40 లక్షల రూపాయల మేరకు ఇలాంటి దరఖాస్తులు వచ్చి ఆగిపోయాయని భావిస్తున్నారు.

పద్నాలుగేళ్ల నుండి నిరుద్యోగులు పెరుగుతున్న ఎనిమిదిన్నరలక్షలమందికూడా ఇదే అవస్థ పట్టినట్లు చెపుతున్నారు.

పాడి కేంద్రాలకు ఇంతవరకూ సమృద్ధిగా రుణాలు ఇస్తున్న ఒక బ్యాంకుకూడా ఇప్పుడు రుణాలను ఆపివేస్తున్నట్లు తెలిసింది.

బ్యాంకులు రుణాలు ఇస్తేగాని ఆపివేస్తే పశు వ్యాపారం పూర్తిగా దెబ్బతింటుందని పాల ఉత్పత్తిదారుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

తెలంగాణా ప్రాంతంలో రెండు సంవత్సరాలా వరుసగా కరువు వచ్చి పాల దిగుబడి బాగా దెబ్బతిన్నది. కొత్తగా పాడి గేదెల్ని కొని, పాల కేంద్రాలకు సరఫరా ద్వారా తమ ఆదాయాన్ని పెంపొందించుకొనవలసిన రైతులకు ఇప్పుడీ నిర్బంధాల వల్ల మరిన్ని సమస్యలు ఎదురవుతున్నాయి

## రాష్ట్రపతి గిరి నగరానికి రాక

హైదరాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

రాష్ట్రపతి వి.వి. గిరి నేడు మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు ఆయన ఇక్కడ ఒక రోజు ఉంటారు.

ముఖ్యమంత్రి వెంగళరావు, మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి, మంత్రులు, విధానసభ స్పీకరు, విధాన పరిషత్ ఛైర్మన్, చిరి పలువురు అధికారులూ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు. రాష్ట్రపతికి పూలమాలలు వేసారు.

విమానాశ్రయం వద్ద గుమికూడిన జనం "గిరి-జిందాబాద్" అనే నినాదాలతో రాష్ట్ర పతికి స్వాగతం చెప్పారు.

## సంగారెడ్డి అవిటి విద్యార్థులకు చేతితోనడిపే సైకిళ్ల పంపిణీ

సంగారెడ్డి, డిసెంబర్ 25

సంగారెడ్డి హరిజన విద్యార్థి వసతి గృహంలోగల ముగ్గురు విద్యార్థులకు చేతితోనడిపి చే సైకిళ్ళను అందచేయనున్నట్టు మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ మహమ్మద్ మహమూద్ అలీ చెప్పారు. ఆ హాస్టలులోని విద్యార్థులందరికీ ఒక్క ఇంటి బట్టలు కూడా సమకూర్చ చేయనున్నట్టు ఆయన చెప్పారు.

రాజీవ్ విద్యార్థుల వసతి గృహానికి ఒక టీవీయాను, గోడగడియారాన్ని కూడా అందజేస్తారు.

## మారుతున్న వ్యవస్థలో రేడియో తటస్థంగా ఉండజాలదని ప్రకటన

త్రిచూర్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

దేశ అభివృద్ధికి అధునికీకరణ, పురోగమనానికీ, మార్పునకూ ఒక సాధనమైనప్పుడు ఆకాశవాణి తట్టస్థంగా ఉండజాలదని సమాచార ప్రసార శాఖ ఉపమంత్రి దర్శన్‌సింగ్ అన్నారు.

కార్యక్రమాలు రూపొందించి ప్రసారం చేసే ఆకాశవాణి త్రిచూర్ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో సభకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

భూస్వామ్యవ్యవస్థనుండి ఉత్పత్తి స్థాయికి మనుషులు తనంతనుండి పగటికి సమాజం పరివర్తనచెందుతున్నదని, మారుతున్న పద్ధతికి అనుగుణంగా రేడియోకూడా మారడం అవసరమని ఆయన చెప్పారు.

యథార్థత వాదులకి మార్పు వాదులనే జాలి పథ్య జరిగేదోరాజులో ఆకాశవాణి తటస్థం వహించజాలదని ఆయన అన్నారు.

## పసిఫిక్ సముద్రంలో పడవ తలక్రిందులై 100మందికిపైగా మృతి

గయాక్విల్ (ఈక్వెడార్), డిసెంబర్ 25 (యు.పి.ఐ)

ఈక్వెడార్ తీరంలో పరపడవ పసిఫిక్ మహాసముద్రంలో నిన్న తల కిందులయిన ప్రమాదంలో 100 మందికిపైగా మృతి చెందారు.

పడవలో 800 మంది ప్రయాణం చేస్తున్నారు. ఎనం క్కిరిసిన కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలిసింది.

నిన్నరాత్రి మొత్తం 127మంది ఈదుకొని ఒడ్డుకు చేరారు.

ఇంతవరకు సుమారు 100మృతదేహాలు లభించాయి. మిగతావారిలో చాలామంది మునిగిపోయివుంటారని లేదా సొరచేపలు తినేశ ఉంటాయని భావిస్తున్నారు.

ప్రమాదం సంభవించిన సమయంలో అక్కడ మంచి వర్షం కురుస్తున్నది.

ఈ పడవ మామూలుగా 100 మంది ప్రయాణం చేయడానికి మాత్రమే సరిపోతుందని, అయితే ఎనం సంఖ్యనుమించి ఎక్కడంతో ఈ ప్రమాదం సంభవించినదని తెలిసింది.

## డి.ఎ. హెచ్చింపును వెనుకటి తేదీనుండి అమలుచేయాలని విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబర్ 25

రాష్ట్ర ఉద్యోగులు సి.సి.ఎస్ కేంద్ర ఉద్యోగులతో సమానంగా హెచ్చింపులు పొందడం పట్ల అలంగాణా టీచర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. గోపాల్ నగరశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ అలీ మొహీద్ ఒక ప్రకటనలో తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు.

ప్రభుత్వం హెచ్చింపిన కరువుభత్యాన్ని వెనుకటి తేదీల నుండి అమలు జరపాలని వారు కోరారు.

సిటీ అంబేద్కర్ విగ్రహం దగ్గర పరంగలేసు విశాఖపట్టణంలో సమానం చేయడం, ఇంటి అద్దె అలవెన్సులు చెల్లించడం, నల్గొండ, ఆదిలాబాదులకు పర్యటనభత్యం పట్ల వారు హర్షం ప్రకటించారు.

## ప్రభుత్వోద్యోగులకు డి. ఎ. హెచ్చింపుపై మరికొందరి హర్షం

హైదరాబాద్, డిసెంబర్ 25 (పిటిఐ)

"ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రచనాత్మకం హెచ్చింపు ఇతర సౌకర్యాల విషయంలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అనుసరించిన వాస్తవికదృక్పథానికి" విధానపరిషత్ సభ్యులు శ్రీయుతులు పి.పి. రామచారి పి రామచంద్రం ఒక ప్రకటనలో అభినందించారు.

ఆందోళనలు, తీవ్ర కాలిక సంప్రదింపులు జరిపినారాల అనంతరం మా తమ ఉద్యోగుల కోర్కెలను తీర్చే పద్ధతి ఇక అంతర్లీనంగా కన్పిస్తున్నదని వారు పేర్కొన్నారు.

ఇతర సమస్యల పరిష్కారంలో కూడా ముఖ్యమంత్రి, ఆయన ప్రభుత్వం ఇదే వాస్తవిక దృక్పథం అనుసరిస్తారని వారు ఆశాభావం వెలిబుచ్చారు.

విజయవాడ: కేంద్ర ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల కరువు భత్యాన్ని హెచ్చిస్తూ ప్రభుత్వం గత కొన్ని నిర్ణయం పట్ల అనేక సిబ్బంది సంఘాలు హర్షం ప్రకటించాయి

ప్రభుత్వ నిర్ణయం సాహసోపేతమైనదనీ, పెట్టలో కూడుకున్నదని ఆంధ్ర ప్రభుత్వ కళాశాల టీచర్ల సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నది. ప్రభుత్వ కళాశాలలో అధ్యాపక టీచర్ల సర్వీసులను క్రమబద్ధం చేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంపై విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలని ఈ సంఘం కోరింది.

కరువు భత్యం హెచ్చింపును ఆంధ్ర ప్రదేశ్ మునిసిపల్ టీచర్స్ యూనియన్ హర్షించింది అయితే మునిసిపల్ టీచర్లకు వేతనాలు సరిగా చెల్లించకపోవడం ఇంకా కొనసాగుతూనే ఉన్నదని, అందువల్ల మునిసిపల్ పాఠశాలలకు నూటికి నూరుశాతం గ్రాంట్లను మంజూరు చేయాలని ఈ సంఘం కోరింది. మునిసిపల్ పాఠశాలలను ప్రభుత్వం చేపట్టాలని కూడా ఈ సంఘం కోరింది.

సెకండరీ పాఠశాలల హెడ్మాస్టర్ల సమస్యలు పరిష్కరించవలసిందిగా రాష్ట్ర హెడ్మాస్టర్ల సంఘం ముఖ్యమంత్రిని కోరింది.

హైదరాబాద్: రాష్ట్రఉద్యోగులకరువు భత్యం హెచ్చింపుపై తెలంగాణా సాల్టన్ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం నాయకులు శ్రీయుతులు బి. ఓదయ్య, బాజా బాబేశ్, అలీ నిర్వింగరావు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

సి.సి.ఎస్ కూడా కేంద్రఉద్యోగులతో సమానంగా చెల్లించాలని అపరిష్కృతంగా ఉన్న సాలన తరగతి సిబ్బంది కోర్కెలను వెంటనే పరిష్కరించాలని వారు ముఖ్యమంత్రిని కోరారు.

## ఖాదీబోర్డు ఉద్యోగులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, డిసెంబర్ 25

స్థానిక సంస్థలపథలనే రాష్ట్ర ఖాదీ గ్రామ పరిశ్రమబోర్డు ప్రభుత్వం నుండి గాంధు పొందుతున్న బోర్డు ఉద్యోగుల పరిస్థితి శోచనీయంగా ఉన్నదనీ వారు 1961నాటి వేతనాలనే పొందుతున్నారని ఖాదీ గ్రామ పరిశ్రమబోర్డు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.నారాయణరెడ్డి ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

1969లో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతనాలను సవరించినదని, కేంద్రప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యంలో సమంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కరువుభత్యాన్ని పెంచుతూనే ఉన్నారని వచ్చేనెల మొదటి తేదీనుండి తిరిగి కరువుభత్యాన్ని పెంచుతున్నా వీరికి ఎట్టి ప్రయోజనం కలుగడం లేదని ఆయన పేర్కొన్నారు.

ఖాదీగ్రామ పరిశ్రమలబోర్డు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 1969లో పెంచిన విధంగానే వేతనాలను సవరించాలని కరువుభత్యాన్నికూడా కేంద్రప్రభుత్వ ఉద్యోగులలో సమంగా ఇవ్వాలని వైద్య చికిత్సభత్యులను నెలవుకాలానికి వేతనాన్ని, ఒప్పు లేట్లలో కన్వెన్షన్, ఉద్యోగ భద్రత మొదలగు సౌకర్యాలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వలెనే వీరికి కూడా కల్పించాలని శ్రీ నారాయణరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును, పరిశ్రమలశాఖ మంత్రి పి. జనిరెడ్డిని ఈనెల 22న తాము కలుసుకొని బోర్డు ఉద్యోగుల సమస్యలపై విజ్ఞాపన పత్రాన్ని అందచేశామని శ్రీ నారాయణరెడ్డి తెలియచేశారు.

ముఖ్యమంత్రి, పరిశ్రమల మంత్రి బోర్డు ఉద్యోగుల సమస్యను సానుభూతితో విన్నారని వారు తగు న్యాయాన్ని చేకూర్చగలరని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## అధికారరహస్యాలచట్టం క్రింద పి.ఐ.బి. అధికారి డిసౌజ అరెస్టు

సికింద్రాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

వెస్ట్ ఇన్పెక్టర్ జ్యూరీ ఉప పోలీసు అధికారి వి.ఎఫ్.డిసౌజాను అధికార రహస్యాల చట్టంక్రింద గత శనివారంనాడు అరెస్టు చేశారు.

పి.ఐ.బి లో ఫోటో, ఫీచర్ సర్వీసుల విభాగం పర్యవేక్షకుడిగా పనిచేస్తున్న డిసౌజా కొన్ని విదేశాలకు కీలకమైన సమాచారాన్ని అందచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

దర్యాప్తు జరుగుతున్నదనీ అయినను పోలీసు కస్టడీలో ఉంచాలనిమేజస్ట్రేట్ ఆదేశించారు.

## అకోలా జిల్లాలో 800 మంది ప్రత్తి ఉత్పత్తిదారుల అరెస్టు

అకోలా, డిసెంబర్ 24 (పిటిఐ)

ఇక్కడకు 105 కిలోమీటర్ల దూరాన మహారాష్ట్ర-మధ్య ప్రదేశ్ సరిహద్దులోకల బార్లాండ గ్రామంవద్ద సుమారు 800 మంది ప్రత్తి ఉత్పత్తిదారులను నిన్న అరెస్టుచేసి, ప్రతి తీసుకువెళ్ళుతున్న 400 బండ్లను పోలీసులు పశపరచుకున్నట్టు ఇక్కడకు సమాచారం అందింది.

జనసంఘానికు చెందిన నిధాన పరిషత్ సభ్యుడు ఎమ్ వి. లాహాలే, విధానసభ సభ్యుడు అరుణ్ వాంఖడే ఆ ఉత్పత్తిదారులకు నాయకత్వం వహించారు.

అమరావతిజిల్లా పోలీసులు వారినిఅరెస్టు చేసారు.

మహారాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పత్తి కొనుగోలు పథకానికి తమసంస్థ వ్యతిరేకం కాదనీ శాసనాన్ని ఉక్కరించి పోరుగు రాష్ట్రాలలో పత్తి అమ్మే సంకల్పంకూడా తమకు లేదనీ మహారాష్ట్ర ప్రత్తి ఉత్పత్తిదారుల సంరక్షకుడు డాక్టర్ దభ్బూ ఆర్. కోల్హే ఒక ప్రకటనలో చెప్పారు అయితే, రైతుల సంపదితశక్తిని ప్రదర్శించడమే నిన్నటి చర్య ఉద్దేశ్యమని ఆయన చెప్పారు.

బార్లాండ పీడుగా వికిలోల ప్రత్తిని తీసుకువెళ్ళడానికి మొన్న ఇదేవిధంగా ఉత్పత్తిదారులు యత్నించారు.

పత్తి కొనుగోలులో ప్రభుత్వం గత్తాధిపత్యం సాధించాలని తలపెట్టినందున ఆ పథకం కింద రైతుకు అధికధర లభించేటు చూడాలని మహారాష్ట్ర శాసనసభలో ఇటీవల ప్రతిపక్షహోదీల నాయకులు కోరారు

అయితే అధిక ధరకోసం ప్రతిపక్ష హోదీల నాయకత్వాన సాగుతున్న ఆందోళన కొనసాగుతూ మిల్లు యజమానులు, 'స్వార్థపరశక్తుల' ప్రోద్బలం ఉన్నదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆ అభ్యర్థనను తోసిపుచ్చింది.

## ద్రవిడ కజగం రద్దు కాబోదని ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 25 (పి.టి ఐ)

ద్రవిడకజగం వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీ ఇ.వి. రామస్వామి నాయకర్ మృతి చెందినందువల్ల ఈపార్టీని పరోపార్టీలో విలీనం చేయడంగానీ వదులుచేయడంలోగాని జరగదనీ అమరజీవి యన ఈ నాయకుడు నిర్దేశించిన మార్గంలో తదుపరి యథాప్రకారం పనిచేస్తుందని ద్రవిడ కజగం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వీరమణి ప్రకటించారు.

## కోహుటెక్ తోకచుక్క

(బిబి పేజీ తరువాయి)

అందుకే అది అత్యంత కాంతివంతంగా కనిపిస్తుంది.

స్కైలాబ్‌లోని వ్యోమగాములు ఈ తోకచుక్క గురించి విస్తృత పరిశోధనలు చేస్తారు. ఇందుకోసం స్కైలాబ్‌లో శాస్త్రపరికరాలు కూడా ఉన్నాయి. ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రమ్‌లోని అల్ట్రావైలెట్, సుదూరఅల్ట్రావైలెట్, ఎక్స్-రే వాలాలలో కొలతలను, సమాచారాలను పదకొండు కెమెరాలు, ఇతర పరికరాల సహాయంతో సేకరిస్తారు మామూలుకంటే కనపడని ఉదజని మేఘాన్ని పీడిద్వారా చూడవచ్చు. క్రిస్మస్ సమయంలో తోకచుక్క కాంతివంతంగా ఉంటుంది. కనుక స్కైలాబ్ వ్యోమగాములు వ్యోమనౌకనుండి బయటికి వచ్చి కోహుటెక్‌ని ఫోటోలు తీస్తారు.

ఈ తోకచుక్క పరిశీలనకోసం అమెరికా, తదితర దేశాలు రాకెట్లను పయోగించనున్నాయి. నాసా శాస్త్రపరిశోధక విమానమగు సి-141నికూడా ఇందుకోసం ఉపయోగిస్తారు. ఈ విమానంలో పెద్దపెద్ద ఇన్ఫ్రారెడ్ టెలిస్కోపులున్నాయి.

కోహుటెక్ అంటే ఖగోళ శాస్త్రజ్ఞులకు ఇంతటి ఉత్తేజంకలగడానికి కారణమేమిటి? సౌర వ్యవస్థ తొలినాళ్ళ ఆదిమ పదార్థాల మచ్చలను గురించి తెలుసుకోటానికి ఈ తోకచుక్క అరిటిఆ రాగలదు, అంటారు శ్రీ మారన్.

భూమిపంటి గహాలు పుట్టుక, పరిణామాలు ఏమిటో తెలుసుకొన్నప్పుడే భూమి సారవ్యవస్థ భవిష్యత్తు గురించి ఊహించటానికి వీలుంటుంది. కోహుటెక్ పరిశీలన వల్ల అన్ని ప్రశ్నలకు జవాబులు లభించకపోయినప్పటికి, భావి పరిశోధనలకు ఇది ఉపకరించవచ్చునని శాస్త్రజ్ఞుల భావం.

## దొంగ పర్మిట్లపై కార్లు కేటాయించే ముఠా అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

దొంగ పర్మిట్లపై లారీలు కేటాయించి వసూళ్ళకు ఒక ముఠాను పోలీసులుపట్టుకున్నారు. ఈ విధంగా దొంగపర్మిట్లపై లారీలు పొందినట్లు 40కేసులను పోలీసులు కనుగొన్నారు. ఈ సందర్భంలో అలహాబాద్ ప్రాంతం దళారులిద్దరిని అరెస్టు చేసి పోలీసులు వారినుండి సమాచారం సేకరిస్తున్నారు.

ఈ దొంగపర్మిట్ల లారీలను 50కార్లను పోలీసులు కనుగొన్నారు. ఒక సుప్రసిద్ధ ఫిలిమ్‌స్టార్ కారు, ఒక మాజీ మహారాణి కారు, పెద్దమంది ప్రముఖుల కార్లు ఈ విధంగా కనుగొన్నకార్లలో ఉన్నాయి.

మాజీ మహారాణి పేరుమీద రిజిస్టరయిన ఒక కారుతో సహా ఇతరవారు నాలుగు అంబాసిడర్ కార్లు, రెండు ఫియాట్ కార్లను మూతపడే పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన

సిటీ సివిల్‌కోర్టులోని మహిళా జైలు వెనుకవున్న భూమి విషయంలో ప్రతిత్వానికి మరియు శ్రీ మోహన్‌నవాజ్ మరియు ఇతరుల మధ్య కేసు నడుస్తున్నదని ఇందు మూలమున ప్రజలకు తెల్పదమైనది. కేసు పరిష్కారమయ్యేలోపు యీ భూమి విషయంలో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరూడదని ఇందు మూలమున హెచ్చరించడ్డనది.

జైల్ సూపరింటెండెంట్,
సెంట్రల్ డివిజన్, హైదరాబాద్.
(DIPR & T-1104/73)




సౌండ్-100 మోటార్ సైకిల్ మా షోరూమ్‌లో వచ్చియున్నది బండి తొందర్లో కావాలంటే వెంటనే బుక్ చేసుకొనండి

వెస్ట్ జర్మనీ సహకారముతో బండి తయారు చేయబడినది

—మిగతా వివరములకు —
శ్రీ హనుమాన్ ఏజన్సీస్
సికింద్రాబాద్ బస్‌స్టాండ్ దగ్గరలోనున్న మా షోరూమ్‌లో సంప్రదించండి

(BAP)


## మరిన్ని ప్రభుత్వ కార్యక్రమాలు

హైదరాబాద్, డిసెంబర్ 25 (పి.టి.ఐ)

రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి కేంద్ర ప్రభుత్వ సిబ్బందితో సమానంగా డి. ఎ. ఇవ్వడంగాక ప్రభుత్వం గతకొన్ని నిర్ణయాలు పట్ల గ్రామాభివృద్ధి అధికారుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు నేడొక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు.

గ్రామాభివృద్ధి అధికారుల సమస్యల పరిష్కారానికై ఎంతో చర్యలు గైకొనవలసిందిగా ఆయన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును అర్థించారు.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of The Deccan Chronicle Press 36. Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher: K. R. Nandagopal. L.M.E.E. Editor: Gora Sastri.


# హనీడ్యూ
## ప్రత్యేక కమ్మదనం ప్రతిమనసుకూ నిండుదనం

యీనాడు ఎంతో మంది హనీడ్యూ కమ్మదనాన్ని ఆస్వాదిస్తున్నారు. ఏర్పికూర్చిన మేలురకం పొగాకును విశిష్టంగా మేళవించి పరిపక్వం చేయడంవల్ల, మీకు సంతృప్తి నిచ్చే కమ్మని రుచి లభిస్తోంది.

ఇప్పుడు లభిస్తోంది గోల్డెన్ జూబిలీ ప్యాక్‌లో

50 పైసలకు 10
(స్థానిక పన్నులు అదనం)

HDC-1/73 TEL

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్‌వారి నాణ్యమైన ఉత్పత్తి